www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 116 బుధవారం, సెప్టెంబర్ 09, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


2లో

# కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్



ఎర్రవెల్లి టూ బోయిన్‌పల్లివరకు రాజకీయ కాక
కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించిన కాంగ్రెస్ నేతలు
అడ్డుకున్న పోలీసులు..?మాజీ సీఎం వ్యవసాయ క్షేత్రం చుట్టూ పహారా
కేసీఆర్‌కు రక్షణగా కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు
రెండు పార్టీల పరస్పర నిరసనలతో ఉద్రిక్తత
బీఆర్ఎస్ ముఖ్యనేతలను అరెస్టు చేసిన పోలీసులు
పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు,
తదితరులు..సాయంత్రానికి విడుదల
పాలక, ప్రతిపక్షాలకు వేర్వేరు నిబంధనలా?: హరీశ్‌రావు

**హైదరాబాద్: సెప్టెంబర్ 08 :** అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బ్లాక్ టీషర్ట్స్‌తో మొదలెట్టిన నిరసన.. అటు ఇటు తిరిగి చివరకు మంగళ వారం కేసీఆర్ ఫామ్‌హోస్‌ను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ముట్టడించే వరకు వెళ్లింది. ఇరుపార్టీల కార్యకర్తల ఆందోళనలతో ఎర్రవెల్లి రణక్షేత్రంగా మారింది. దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎర్రవెల్లికి తరలివచ్చారు. మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్ గ్రామం వైపు నుంచి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఫామ్‌హౌస్ వైపు కదిలారు. పార్టీ జెండాలు పట్టుకుని, డప్పుల మోతల మధ్య కార్యకర్తలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. 'కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ ఎర్రవల్లి పరిసరాలు రాజకీయ నినాదాలతో మార్మోగాయి. కాగా వరదరాజపూర్ చౌరస్తాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా రేవంత్‌రెడ్డి, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. **భారీగా పోలీసుల మోహరింపు** కాంగ్రెస్ కార్యకర్తలు ఫామ్‌హౌస్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిరసనకారులు ముందుకు వెళ్లకుండా పోలీసులు పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. **గజ్వేల్‌లో సైతం ఉద్రిక్తత** కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు, పార్టీ శ్రేణులు గజ్వేల్ నుంచి డప్పులతో ఫామ్ హౌస్ వైపు పెద్దఎత్తున బయల్దేరారు. దాంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అలాగే కేసీఆర్‌కు రక్షణగా వెళ్తున్న మిగతా2లో...

# మీ తల్లిని కాదు.. నా తల్లిని అన్నారు

- ఆవేశం మీకు కాదు.. నాకుండాలి హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం
- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సమాధానం ?చెప్పాలన్న బీఆర్ఎస్
- ఘటనపై పూర్తి నివేదిక కోరామన్న శ్రీధర్ బాబు
- నివేదిక వచ్చిన తర్వాత చర్యలుంటాయన్న స్పీకర్
- స్పీకర్ పై వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలన్న కాంగ్రెస్
- స్పీకర్ అంటే తమకు చాలా గౌరవం ఉందన్న హరీశ్ రావు
- తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అలా మాట్లాడలేదు
- స్పీకర్ అలా భావిస్తే విచారం వ్యక్తం చేస్తున్నామన్న హరీశ్
- పోలీసులపై కేటీఆర్ దాడి చేశారన్న మంత్రి సీతక్క
- ఈ వివాదాలను ఇంతటితో ఆపాలన్న ఏలేటి
- శాసన సభలోవాడీ వేడి చర్చ

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..



**హైదరాబాద్ 08 :** తెలుగు రాష్ట్రా ల్లో మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరు ములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హె చ్చరించింది. తెలంగాణలో అనేక జిల్లాల్లో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్, ఉత్తర జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకా శం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు, ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మత్స్య కారు లు తీరప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి


2లో

## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లకు సస్పెన్షన్

●సెషన్ మొత్తానికి సస్పెన్షన్ వేటు ●ఇద్దరు ఎమ్మెల్సీలపై చర్యలకు తీర్మానం


2లో

## స్పీకర్‌ను పరామర్శించిన సీఎం రేవంత్..


2లో

## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా...

- నాకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి


2లో

## తెలంగాణలో 17 మంది డిఎస్‌పిల బదిలీ


2లో

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మీ తల్లిని కాదు.. నా తల్లిని అన్నారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 08 :**రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ఘటనలపై మంగళవారం కూడా సభలో వాగ్యుద్ధం జరిగింది. ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి అంటూ..ఒక దశలో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. హరీశ్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో రోజు సభ ప్రారంభమైన వెంటనే నల్లబ్యాడ్జీలతో బీఆర్‌ఎస్ సభ్యులు హాజరయ్యారు. సీనియర్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సభ్యులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్రంలోని యావత్ మహిళలపై జరిగిన దాడిగా దీన్ని పరిగణిస్తున్నామన్నారు. " కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ.. కౌరవ సభగా మారింది. ఆనాడు కౌరవులకు పట్టిన గతే రేపు.. కాంగ్రెస్ పార్టీకి పడుతుంది" అని తీవ్రంగా విమర్శించారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. "మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం ఉంది. మీరు చెబితే నేను వినట్లేదా.. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం.. నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు" అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల తనకు కూడా గౌరవం ఉందన్నారు. నాకున్న ఎనిమిది మంది అక్కా చెల్లెళ్లతో పాటు వారు కూడా తన సోదరీమణులేనని పేర్కొన్నారు. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనకు సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పీకర్ స్పష్టంచేశారు.శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మహిళా సభ్యులపై జరిగిన ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలని స్పీకర్ పోలీసులను ఆదేశించారని వివరించారు. మహిళల పట్ల గౌరవం మాకూ ఉందన్నారు. తప్పు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్‌ఎస్ సభ్యులు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సభను ఎలా నడపాలనే అంశంపై బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఇలా చేయొద్దు.. అలా చేయొద్దు అని చెప్పడానికి వాళ్లెవరు..?అని ప్రశ్నించారు. అనుకుంటే.. భావిస్తే ఏంటి.. వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది కదా?అని హరీశ్‌రావును ఉద్దేశించి ప్రశ్నించారు... మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై నివేదిక ఇవ్వాలని స్పీకర్ ఆదేశించారు.. స్పీకర్‌పై జరిగినదాన్ని పక్కనపెట్టాలని చెప్పటంతోనే ఆ ఘటనను వీరు ఎంత లైట్‌గా తీసుకుంటున్నారో అర్థమవుతుందని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని బీఆర్‌ఎస్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ను దూషించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ గేట్ దగ్గర మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టింది ఎవరూ.. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పింది ఎవరని ప్రశ్నించారు. స్పీకర్‌ను ఆయన తల్లిని దూషించి ఇప్పుడు లేదని దబాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులపై దాడులు చేయడం సబబేనా అనినిలదీశారు. అసెంబ్లీలో రూల్ తెచ్చిందే మీరు.. మీరే పాటించరా అని విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు లకారం భాషతో సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, తమ చీర లాగారు.. కొట్టారని బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చెబుతున్నారు.. నిజంగా మహిళా సభ్యులపై దాడి జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కూడా కేసులు పెడతామని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానిస్తే సహించబోమన్నారు. ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ వ్యాఖ్యలపట్ల వారికి కనీస పశ్చాత్తాపమే లేదన్నారు. స్పీకర్ పదవిని అవమానించడం అంటే రాజ్యాంగ వ్యవస్థనే అవమానించడమన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు మాకు కూడా సోదరీమణులే.. వారిపై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించమని చెప్పారు. ఒకవైపు మహిళలపై జరిగిన ఘటనపై విచారణ కోరుతూ.. మరోవైపు స్పీకర్‌పై వ్యాఖ్యలను సమర్థించడం ఏ న్యాయం?అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాల ప్రజలు కూడా ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉండడాన్ని బీఆర్‌ఎస్ జీర్ణించుకోలేక పోతోందా?అని ప్రశ్నించారు. చట్టసభల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా వ్యవహరించడం బాధాకరమన్నారు. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు స్పీకర్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నాయని గుర్తు చేశారు. ఇదే అంశంపై ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యే అనురిద్‌రెడ్డి మాట్లాడారు.బీజేపీ సభ్యులు 22ఏపై చర్చించాలని పట్టుబట్టారు. ప్రజా సమస్యలు చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పోడియం ముందు బైటాయించారు. మంత్రి జోక్యం చేసుకుని ఆ అంశంపై ప్రత్యేక చర్చ ఉందని చెప్పారు. వారు, వీరు కలిసి లోపాయికారి ఒప్పందంతో స్పీకర్‌పై జరిగిన దాడిని పక్కదారి పట్టిస్తున్నారనిబీజేపీసభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లకు సస్పెన్షన్

**హైదరాబాద్,సెప్టెంబర్ 08 :** తెలంగాణ రాజకీయాల్లో అసెంబ్లీ ఆవరణలో చోటు చేసుకున్న వివాదం మరో కీలక మలుపు తిరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై శాసనమండలి సస్పెన్షన్ వేటు వేసింది. ప్రస్తుత వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు ఇద్దరినీ మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత శాసనమండలి ఛైర్మన్ మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి ఆమోదం లభించిన తర్వాత తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిని ప్రస్తుత సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యల వ్యవహారాన్ని శాసనసభ కూడా తీవ్రంగా పరిగణించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ తీర్మానం చేసింది. తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టారు. స్పీకర్ పదవికి గౌరవం తగ్గించేలా వ్యాఖ్యలు చేయడాన్ని శాసనసభ ఖండించింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహిళల ఎదుట అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలను కూడా సభ ఖండించింది.

బీఆర్‌ఎస్ సభ్యుల ప్రవర్తనకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత వహించాలని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని శాసనమండలి ఛైర్మన్‌కు పంపించారు. దీనిపై మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు మరో తీర్మానం ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటింగ్ అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ నిర్ణయం వెలువడింది. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఘటనకు సంబంధించి తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మంగళవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకుని విచారించిన తర్వాత కోర్టులో హాజరుపరిచారు. అయితే నాంపల్లి కోర్టు పోలీసుల రిమాండ్ అభ్యర్థనను తిరస్కరించింది. వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేయాలని ఆదేశిస్తూ.. ఒక్కొక్కరు రూ.10 వేల పూచీకత్తుతో పాటు రెండు ష్యూరిటీలు సమర్పించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు ష్యూరిటీలు సమర్పించిన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు విడుదలయ్యారు.

కోర్టు నుంచి విడుదలైన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలు శాసనమండలికి హాజరయ్యారు. వారు సభలోకి రావడంపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ఈ పరిణామాల మధ్యే సస్పెన్షన్ తీర్మానం మండలి ముందుకు వచ్చింది. తమ పార్టీ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని బీఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో ఆందోళన చేపట్టారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. ప్రభుత్వం తమ పార్టీ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు.

# కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్


(మొదటి పేజీ తరువాయి)


గజ్వేల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్, శ్రీగిరిపల్లి, గణేష్‌పల్లి, అల్లిరాజ్ పేట్, సింగరాయపల్లి చౌరస్తా, గౌరారం, పాములపర్తిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు ఇరు పార్టీల శ్రేణులను చెదరగొట్టారు. **కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేల అడ్డగింత** ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయల్దేరడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న వారిని హకీంపేట, బొల్లారం వద్ద పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులను బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి తదితరులను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు విషయం తెలియడంతో బీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీసు స్టేషన్లకు తరలివచ్చారు.హకీంపేట వద్ద బీఆర్‌ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి పర్యవేక్షణలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అరెస్టు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

**ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి : కేటీఆర్** ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పకుండా బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులు, అరెస్టులకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించిన తీరును ఖండించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2,500, ఆడపిల్లలకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. హామీల అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కేసీఆర్ తమకు సూచించారని తెలిపారు. సోమవారం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మంగళవారం కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవెల్లి వెళ్తుంటే అడ్డుకున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారన్నారు.

**పాలక పక్షానికి.. ప్రతిపక్షానికి వేర్వేరు నిబంధనలా? : హరీశ్‌రావు** పాలక పక్షానికి, ప్రతిపక్షానికి వేర్వేరు నిబంధనలు ఉన్నాయా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్‌ఎస్ నాయకులను ఎర్రవెల్లి వెళ్లకుండా అడ్డుకుంటూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మాత్రం అనుమతిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసే హక్కు తమకు ఉందని, ఎర్రవెల్లి వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో పోలీసులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ నేతల అరెస్టులతో ఆయా పోలీస్‌స్టేషన్ల వద్ద పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరి నాయకులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

## స్పీకర్‌ను పరామర్శించిన సిఎం రేవంత్..

**హైదరాబాద్: సెప్టెంబర్ 08 :**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆయన ఛాంబర్‌లో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు కలిసి పరామర్శించారు. సోమవారం అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాల నేపథ్యంలో స్పీకర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు కలిశారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు స్పీకర్‌ను వ్యక్తిగతంగా దూషించటంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ సోమవారం కంట తడి పెట్టుకున్న దృశ్యాలు చూసి ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. మంగళవారం అసెంబ్లీకి రాగానే స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టిలు స్పీకర్‌ను పరామర్శించి, ఓదార్చారు. సోమవారం జరిగిన సంఘటనలపై వారిద్దరూ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని స్పీకర్‌కు వారు హామినిచ్చారు.

## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా...

**హైదరాబాద్,సెప్టెంబర్ 08 :**తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026

**హైదరాబాద్,సెప్టెంబర్ 08 :** తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డిలతో కలిసి సచివాలయంలో ఈ ఛాలెంజ్ అధికారిక పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... షార్ట్ ఫిలింలు, బతుకమ్మ పాటలు, సృజనాత్మక వీడియోల ద్వారా తమ ప్రతిభను చాటుకోవాలనుకునే యువ ఫిలిం మేకర్లకు ఈ ఛాలెంజ్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రతిబింబించేలా షార్ట్ ఫిలింలను రూపొందించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో యువ దర్శకులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.

## గణేశ్ మండపాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి: సజ్జనార్



**హైదరాబాద్,సెప్టెంబర్ 08 :** గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ స్పష్టం చేశారు. గణేశ్ మండపాల వివరాలను ఉత్సవ నిర్వాహకులు ముందస్తుగానే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్వాహకులు పోలీస్‌పోర్టల్. టిఎస్‌పోలీస్.జిఓవి.ఇన్/ ఇన్‌డెక్స్. హెచ్‌టిఎం పోర్టల్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అధికారిక పోర్టల్ ద్వారా సమాచారం అందించి హైదరాబాద్ సిటీ పోలీస్ కు సహకరించాలని కోరారు. మండపాల ఏర్పాటు, నిమజ్జన వివరాలు ముందుగానే తెలిస్తే ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, తగిన భద్రతాను పోలీసులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

## తెలంగాణలో 17 మంది డిఎస్‌పిల బదిలీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 08 :** రాష్ట్ర పోలీసు శాఖలో 17 మంది డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ (డిఎస్పి)లకు బదిలీలు, పోస్టింగులు కల్పిస్తూ డిజిపి సి.వి ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీ అయిన అధికారులను సంబంధిత యూనిట్ అధికారులు వెంటనే రిలీవ్ చేసి, కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో విధుల్లో చేరేలా ఆదేశాలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న డిఎస్పి కె. బాలకృష్ణారెడ్డిని మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసిపిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.జీ. శివశంకర్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.ఎస్‌కె. అబ్దుల్ రహ్మాన్‌ను జయశంకర్ భూపాలపల్లి డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా నియమించారు. ఏ. రవి కుమార్‌ను జగిత్యాల డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. బి. నందిరామ్ నాయక్‌ను డిజిపి కార్యాలయంలోని డిజి కంట్రోల్ రూమ్ డిఎస్‌పిగా, బి. సోమ్నారాయణ్ సింగ్‌కు టిజిపిఏ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. జె. వెంకటేశ్వర్‌రావును మెదక్ డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా, బి. కిషన్ కుమార్‌కు హైదరాబాద్ సిటీ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎల్. రమేశ్ కుమార్‌ను హైదరాబాద్ సిటీ సిటిసి ఏసిపిగా నియమించారు. ఎన్. శ్రీనివాస్‌రెడ్డికిసంగారెడ్డి డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు.కదరు వెంకట్‌రెడ్డిని టిజిపిఏ డిఎస్‌పిగా నియమించారు. కొమట్ల సుబ్బరామిరెడ్డికి హైదరాబాద్ సిటీ సిసిఎస్ అండ్ డిడి ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్. సుదర్శన్‌ని హైదరాబాద్ సిటీ సిసిఎస్ అండ్ డిడి ఏసిపిగా నియమించారు. ఎన్. శంకర్‌కుహైదరాబాద్ సిటీ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. పీ. విజయ్ కుమార్‌ను వెస్ట్ జోన్ రోడ్ సేఫ్టీ డిఎస్‌పిగా నియమించారు. కె. భాస్కర్‌కు టిజిపిఏ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎం. వెంకట నర్సయ్యను సిఐడి డిఎస్‌పిగా నియమించారు. కొత్తగా పోస్టింగ్ పొందిన అధికారులు తమ రిలీవ్ అనంతరం వెంటనే విధుల్లో చేరి, సంబంధిత ఉన్నతాధికారులకు ఛార్జ్ రిపోర్టులు సమర్పించాలని డిజిపి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# అశోక్ జ్ఞాపకాల్లో ఆప్యాయత

- విద్యార్థులకు అన్నదానం
- సేవా కార్యక్రమాలతో స్మరించుకున్న కుటుంబ సభ్యులు
- విద్యార్థులకు అన్నదానంతో పాటు స్టడీ మెటీరియల్ పంపిణీ












**లక్ష్మీదేవిపేట, ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్ )**
చదువుకున్న పాఠశాలలోనే తమ ఆత్మీయుడి జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల రూపంలో నిలిపారు. దుర్గం అశోక్ స్మారకార్థం లక్ష్మీదేవిపేట హైస్కూల్‌లో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. అశోక్ భార్య సౌజన్య, కుమార్తె అవని, కుమారుడు రాహుల్ స్వయంగా పాల్గొని విద్యార్థులకు అన్నదానం చేశారు.

**విద్యార్థులకు స్టడీ మెటీరియల్**

అశోక్ జ్ఞాపకార్థం అమరావతి విద్యాలయంలోనూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అశోక్ కుమారుడు, కుమార్తె తమ తోటి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థుల చదువుకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.

**సేవా కార్యక్రమాన్ని అభినందించిన ప్రజాప్రతినిధులు**

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశవతి రమేష్, ఉపసర్పంచ్ కొండ తిరుపతి పాల్గొని అశోక్ కుటుంబ సభ్యుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు. జ్ఞాపకాలను కేవలం మాటల్లో కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, స్వర్ణ, దీప్తి, సలేంద్రం, సోనాలిక తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యత లు చేపట్టిన భూపాలపల్లి ఎక్స్ ఐజ్ సూపరిండెంట్

**ములుగు సీఐ నీ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం**






**ములుగు :** కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన భూపాలపల్లి ఎక్స్ ఐజ్ సూపరిండెంట్ బి కిరణ్ ని ములుగు ఎక్స్ ఐజ్ సీఐ సుస్మిత ను మంగళ వారం మర్యాద పూర్వక కంగా కలిసి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈసందర్బంగా కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్.లు మాట్లాడు తూములుగు జిల్లా లో కల్లు గీత కార్మికులు ఎదురుకుంటున్నసమస్య లు పరిష్కారం కొరకు కృషి చేయాలనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ములుగు పట్టణ నాయకులు గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ పైడి మల్లా మొగిలి గౌడ్ తో పాటు పాల్గొన్నారు.

# మీ-సేవా కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు

- పౌరులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించాలి
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు జిల్లా









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 )పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లాలోని మీ-సేవా కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలను అందించాలని శ్రీ సిహెచ్. మహేందర్ జీ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు గ మీ-సేవా నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశారు. మీ-సేవ సేవల పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల కంటే అధికంగా వసూలు చేయడం, అనధికార మధ్యవర్తిత్వానికి పాల్పడటం, ప్రజల నుంచి అధిక మొత్తాలను వసూలు చేయడం వంటి చర్యలను ఇకపై ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు.

**ఫిర్యాదు వస్తే విచారణ -- నిరూపితమైతే శాశ్వత రద్దు::**

మీ-సేవా కేంద్రంపై అధిక రుసుముల వసూళ్లు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపడతామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. విచారణ సమయంలో అవసరమైతే సంబంధిత కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తామని, ఆరోపణలు నిజమని తేలితే మీ-సేవా ఫ్రాంచైజీ/అనుమతిని శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మీ-సేవా కేంద్రాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఏర్పాటు చేసినవని, వాటి విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి మీసేవ కేంద్ర నిర్వాహకుడి పై ఉందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతో, నిజాయితీతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని వారు సూచించారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఎలక్ట్రానిక్స్ సర్వీస్ డెలివరీ (ఈ ఎస్ డి) గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ప్రజలతో ప్రతి సందర్భంలోనూ మర్యాదపూర్వకంగా, సహనంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి అని సూచించారు.

ప్రజల పట్ల దురుసు ప్రవర్తన లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించి పునరావృత ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి, తగిన చర్యలు తీసుకోబడతాయి.

మీసేవ కేంద్రాన్ని సాంకేతిక లేదా వ్యతిగతమైన కారణాల వలన తాత్కాలికంగా లేదా శాశ్వతంగా మూసివేయాల్సి వస్తే ముందస్తుగా జిల్లా పరిపాలనకు సమాచారం అందించాలి.

ముందస్తు సమాచారం లేకుండా కేంద్రాలను మూసివేయడం తీవ్రంగా పరిగణించబడుతుందని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

మీసేవ ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెన ని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

కళ్యాణ లక్ష్మి, యు డి ఐ డి (సదరం), బర్త్ డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. మీ సేవ వి ఎల్ ఇ లు ఈ ఎస్ డి/మీ సేవ మార్గదర్శకాల ప్రకారం తమ కేంద్రాలను తప్పనిసరిగా నిర్వహించాలి. కేంద్రాల్లో క్రింది సౌకర్యాలు అంశాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలి:

1. సిటిజన్ చార్టర్ / నూతన రేట్ చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలి.
2. మీ సేవ అధికారిక లోగోలు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలి.
3. భూభారతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి.
4. కేంద్రంలో పవర్ బ్యాకప్ సౌకర్యం ఉండాలి.
5. ప్రజల సౌకర్యార్థం తగినన్ని కుర్చీలు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి.
6. కేంద్రానికి సంబంధించిన నేమ్ బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.
7. మీ సేవ కేంద్రాల్లో నిర్దేశించిన మీ సేవ ప్రత్యేక రంగులను మాత్రమే ఉపయోగించాలి.
8. పరిష్కారం కాల్ సెంటర్ 1100, సంబంధిత తహసీల్దార్ ఇ డి ఎం సంప్రదింపు నంబర్లను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలి.
9. కేంద్రంలో తగిన వేగంతో పనిచేసే బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ సౌకర్యం ఉండాలి.

అలాగే, అన్ని ఆధార్ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లోనే నిర్వహించాలి అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్ శివకుమార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మీసేవ ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

శ్రీ సిహెచ్. మహేందర్ జీ,

## రామప్ప దేవాలయంను సందర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత





**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రెండు రోజుల కిందట పునరుద్దరించినటువంటి సోమసూత్రాన్ని వారు పరిశీలించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిజం గైడ్ వెంకటేష్ టూరిస్ట్ పోలిసులు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## ఇదిగో పత్రికా శైలిలో కుదించి, స్పష్టంగా రూపొందించిన వార్త:

**జగద్గిరిగుట్ట 280 డివిజన్ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా ఎర్ర నాగేష్**



**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**
జగద్గిరిగుట్ట 280 డివిజన్ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా ఎర్ర నాగేష్ ఎన్నికయ్యారు. సేవా యూత్ అసోసియేషన్ భవన్‌లో జిల్లా కో-ఇన్‌చార్జి ఎర్రమౌని యాదగిరి సమక్షంలో, మండల ఇన్‌చార్జి రాచమల్ల యాదగిరి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వేల్పుగొండ పరశురాములు, కార్యదర్శిగా గ్యార మహేష్, ఉపాధ్యక్షులుగా ఎర్ర సైదులు, బరపటి సైదులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఎర్ర యాకన్న, తిరుపతి, ఎర్ర వీరన్న, సలోని పాల్గొన్నారు. అలాగే ఎంఎస్పీ 280 డివిజన్ అధ్యక్షుడిగా మిరియాల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నరాల వీరస్వామి, అధికార ప్రతినిధిగా ఈదుల నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎర్ర నాగేష్ మాట్లాడుతూ జాతి సేవకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

బుధవారం,
సెప్టెంబర్ 09, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# జీడిమెట్లలో వివాహిత అదృశ్యం

### ఇంటి నుంచి వెళ్లిన మహిళ కోసం పోలీసుల గాలింపు
### ఓ వ్యక్తిపై భర్త అనుమానం

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**



కుత్బుల్లాపూర్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో ఓ వివాహిత అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్‌కు చెందిన అబిజిత్ గౌస్ భార్య ప్రియాంక గౌస్ (29) సెప్టెంబర్ 7న రాత్రి ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు.

ఇల్లు ఖాళీ చేసే విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగిన అనంతరం ఆమె ఇంటి నుంచి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెళ్లే సమయంలో భర్తకు చెందిన మొబైల్ ఫోన్, కెనరా బ్యాంక్ ఏటీఎం కార్డును వెంట తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఆమె ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉండటంతో ఆందోళన చెందిన భర్త బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు.గతంలోనూ ఆమె ఇలాగే ఇంటి నుంచి వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చిన సందర్భాలు ఉన్నాయని ఫిర్యాదుదారు తెలిపారు. అయితే ఈసారి ప్రియాంక అదృశ్యం వెనుక అంకుష్ రామ్ అనే వ్యక్తి ప్రమేయం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.ఫిర్యాదు ఆధారంగా జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన మహిళ ఆచూకీ కోసం పోలీసులు వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా కమిటీ ఎన్నిక

### - ఏకగ్రీవంగా నూతన కమిటీకి ఎన్నికైన మహిళా నాయకులు





**శేరిలింగంపల్లి: ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మాదిగ మహిళా కోర్ కమిటీ చైర్మన్ చౌటపల్లి విజయ, ఎంఎంఎం జాతీయ అధ్యక్షురాలు జె.పి. లతా మాదిగ, ఎంఎంఎం రాష్ట్ర అధ్యక్షురాలు రజియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మాదిగ మహిళా సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, మహిళలను సంఘటితం చేయడం, వారి సమస్యలపై సమష్టిగా పోరాడడంపై సమావేశంలో చర్చించారు.అనంతరం రంగారెడ్డి జిల్లా నూతన మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా ఎం. వరలక్ష్మి, శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలిగా బాబితా, కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా కళ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సంఘాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమావేశంలో మాదిగ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోపిడీ కేసులో ముగ్గురికి మూడేళ్ల జైలు

### బలమైన సాక్ష్యాలతో నిందితులకు శిక్ష పడేలా చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన దోపిడీ కేసులో ముగ్గురు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ ఌ×× అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది. జూబ్లీహిల్స్ పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి బలమైన సాక్ష్యాధారాలను కోర్టు ముందు ఉంచడంతో నిందితులకు శిక్ష పడింది.

**షేరింగ్ ఆటోలో మహిళపై దాడి**

పోలీసుల వివరాల ప్రకారం.. 25 ఫిబ్రవరి 2019న పంజాగుట్టలోని ఫోకస్ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేస్తున్న ఓ మహిళ రాత్రి ఇంటికి వెళ్లేందుకు మైత్రివనం వద్ద షేరింగ్ ఆటో ఎక్కారు. యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ దాటిన తర్వాత శ్రీకృష్ణానగర్ బస్‌స్టాప్ వద్ద దిగాల్సి ఉన్నప్పటికీ ఆటోను అక్కడ ఆపకుండా డ్రైవర్ ముందుకు తీసుకెళ్లాడు.

ఆటోలో ఉన్న నిందితులు మహిళపై దాడి చేసి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, నల్లపూసల దండను లాక్కున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని వాక్స్ బేకరీ వద్ద ఆమెను ఆటో నుంచి బయటకు తోసివేసినట్లు పేర్కొన్నారు. ఘటనలో గాయపడిన బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 132/2019 కింద సెక్షన్ 394 ఐపీసీతో కేసు నమోదు చేశారు.

**ముగ్గురికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష**

ఈ కేసులో మహమ్మద్ మోసిన్ ఖాన్ అలియాస్ ఫైటర్ మోసిన్, ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్, పెరల్ ముని ప్రకాష్ అలియాస్ బాలాజీని పోలీసులు నిందితులుగా గుర్తించారు.అప్పటి దర్యాప్తు అధికారి ఎ. రమేష్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితులపై ఆరోపణలు రుజువైనట్లు నిర్ధారించిన కోర్టు ఌ1 నుంచి ఌ3 వరకు ముగ్గురికీ సెక్షన్ 394 ఐపీసీ కింద మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించింది.ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణి వాదనలు వినిపించారు. కోర్టు విధుల్లో సహకరించిన జూబ్లీహిల్స్ పోలీస్ సిబ్బంది సి. గణేష్ కుమార్, జి. రామకృష్ణ, శరత్ తదితరుల కృషిని పోలీసు అధికారులు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదు అరాచక పాలన

- ●బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు
- ●బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం దారుణం
- ●మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తనపై మండిపాటు
- ● ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి
- ● ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మహిళలతో కలిసి నిరసన










**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, అరాచక పాలనను కొనసాగిస్తుందంటూ బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మంది లక్ష్మి నరసింహారావు( లక్ష్మణ్ బాబు), ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ నాగజ్యోతి అన్నారు. ఈ నెల 8న హైదరాబాద్ లో అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడంతో పాటు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన తీరును నిరసిస్తూ మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం వద్ద( పోస్ట్ ఆఫీస్ ఎదురుగా) బీఆర్ఎస్ నాయకులు, మహిళలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా



ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకాలమర్రి లక్ష్మీ నరసింహారావు (లక్ష్మణ్ బాబు), నియోజకవర్గ ఇన్చార్జ్ నాగజ్యోతి మాట్లాడారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదని,కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వారు మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను అడ్డుకోవడం, మహిళా ఎమ్మెల్యేలను ఈడ్చుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనమని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నలను ఎదుర్కొనే ధైర్యం లేక ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎదుట నిరసన తెలిపే ప్రజాప్రతినిధులపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం, మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల పట్ల అనుచితంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు.

**నల్ల దుస్తులు వేసుకుంటే నేరమా?**

రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రజాప్రతినిధులకు లేదా అంటూ వారు ప్రశ్నలు గుప్పించారు.నల్ల దుస్తులు ధరించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అసెంబ్లీ గేట్ల వద్దే అడ్డుకోవడం దేనికి నిదర్శనమని వారు ప్రశ్నించారు.దేశ రాజకీయ చరిత్రలోనే నల్ల దుస్తులతో నిరసనలు కొత్తేమీ కాదని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా నల్ల దుస్తులతో నిరసన తెలిపిన సందర్భాలన్నాయని వారు గుర్తు చేశారు. అలాంటిది తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలిపితే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందని అన్నారు.ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తుందని ఆరోపించారు.ఇచ్చిన




హామీలపై ప్రశ్నిస్తే ఎందుకు ఉలిక్కిపడుతున్నారో అర్థం కావటం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన సమయంలో వంద రోజుల్లోనే ఇచ్చిన అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులైనా వాటిని ఎందుకు అమలు చేయటం లేదని అన్నారు.రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, గిరిజ నులు, ఉద్యోగులు ప్రతి వర్గానికి ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగడం విడ్డూరంగా ఉందన్నారు.

గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు గా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు.

**కేసీఆర్‌పై ధర్నాకు వెళ్లే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ధర్నా చేసేందుకు కాంగ్రెస్ నాయకులు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు.ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలపై నిరసన చేస్తే పోలీసులు అడ్డుకోవడం, అదే సమయంలో అధికార పార్టీ కార్యకర్తలను భారీ పోలీసు బందోబస్తుతో తీసుకెళ్లడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి స్పష్టమవుతోందన్నారు.

మహిళలకు భరోసా ఇచ్చిన కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేదని ఆరోపించారు.పోలీస్ శాఖతో పాటు వివిధ రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పించడం, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ వంటి వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి చర్యలను వారు ప్రస్తావించారు.మహిళలపై దాడులు జరిగినప్పుడు రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన ప్రభుత్వం, ఇప్పుడు సమస్యను పక్కదారి పట్టించేందుకు రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

**సీతక్కకు జిల్లా ప్రజల సంక్షేమంపై పట్టింపే లేదు**

గిరిజన సంక్షేమంపై గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ కు ప్రభుత్వం, గిరిజన విద్యార్థినుల వసతిగృహాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినులు ఇబ్బందులు కనపడటం లేదా అని అన్నారు.ఐటీడీఏ కార్యాలయానికి పూతలు వేయడం కంటే, ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యార్థినుల హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించడం ముఖ్యమని ఆరోపించారు.విద్యార్థినుల సమస్యలు మీ కళ్లకు కనిపించడం లేదా అని వారు సీతక్కను నిలదీశారు.తమపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్న విషయం తమకు తెలుసనని,ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా తాము భయపడేది లేదని వారు స్పష్టం చేశారు.ఇది భయపడే నాయకత్వం కాదని,ప్రజల మధ్య నిలబడి ప్రజల సమస్యల కోసం పోరాడే నాయకత్వమని అన్నారు.ప్రజలే మా బలమని,అవసరమైతే క్యాంప్ ఆఫీస్ ముట్టడికైనా సిద్ధమని హెచ్చరిక జారీ చేశారు.అధికార బెదిరింపులకు, తప్పుడు ప్రచారాలకు బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని అన్నారు.

అధికారం, పదవులు ఎప్పుడు శాశ్వతం కాదని అన్నారు.కానీ ప్రజల తీర్పు శాశ్వతమని అన్నారు .ఎనిమిది రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన బీఆర్ఎస్ శ్రేణులకు, ప్రజలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై మరింత ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెప్టెంబర్ 8**

జన్నారం: తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జరిగిన దాడిని నిరసిస్తూ ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి ముందే జన్నారం మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడంపై ఆ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతుండగా, కార్యక్రమాన్ని అడ్డుకునే ఉద్దేశంతోనే పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. నిరసన వ్యక్తం



చేయడం ప్రతి పౌరుడికి ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని, శాంతియుతంగా ఆందోళన చేపట్టేందుకు సిద్ధమైన నాయకులను ముందుగానే అదుపులోకి తీసుకోవడం సరైన చర్య కాదని వారు పేర్కొన్నారు.అసెంబ్లీలో జరిగిన ఘటనపై తమ నిరసనను తెలియజేయకుండా అడ్డుకోవడం ద్వారా ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయలేరని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. పోలీసుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు డిమాండ్ చేశారు.ముందస్తుగా అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని, శాంతియుత నిరసనలకు అనుమతి కల్పించాలని పార్టీ నాయకులు కోరారు. అరెస్టులతో ఉద్యమాలను, ప్రజల తరఫున ప్రశ్నించే స్వరాలను ఆపలేరని స్పష్టం చేశారు. “అరెస్టులతో బీఆర్ఎస్ నాయకుల గొంతులను అణచలేరు.. ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను ఆపలేరు” అంటూ నాయకులు

# రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం.

- శాస్త్రీయ అధ్యయనాలు, భద్రతా ప్రమాణాల సమగ్ర పరిశీలన అనంతరమే నిర్ణయం.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08 (పీపుల్స్ న్యూస్)**
యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాలంపేట ప్రత్యేక అభివృద్ధి ప్రాధికార సంస్థ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల పరిధిలో చేపడుతున్న ఓపెన్‌కాస్ట్ మైనింగ్ పనుల వల్ల కాకతీయ రుద్రేశ్వర రామప్ప దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ఏర్పాటుకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం మంజూరు అంశాలపై కమిటీ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని అభిప్రాయాలను వెల్లడించారు. రామప్ప దేవాలయ పరిరక్షణ, పర్యావరణం, శాస్త్రీయ అధ్యయనాలు, నిరంతర పర్యవేక్షణతోపాటు సంబంధిత నిబంధనలు, భద్రతా ప్రమాణాల పై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేశామని, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జీఎం జి. దేవేందర్, పర్యావరణ విభాగం జీఎం పి. సైదులు, ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కులశ్రేష్ఠ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఆర్. సునీత, పురావస్తు శాఖ సహాయ సంచాలకురాలు బి. గంగాదేవి, భారత పురావస్తు సర్వేక్షణ శాఖ సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్లు అజిత్ ఎం.ఎస్., వంశీకృష్ణ జ్యోతి, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు జె. శ్రీధర్‌రావు, ఆచార్య ఎం.పాండురంగారావు, పాలంపేట సర్పంచ్ సీహెచ్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి రజని, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, ఎం పి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు ఆటంకం.. వ్యక్తి అరెస్ట్

## - విధుల్లో ఉన్న సిబ్బందిని దుర్భాషలాడినట్లు ఆరోపణ

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**
నాంపల్లి తాజ్ ఐలాండ్ జంక్షన్ వద్ద విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులను దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని నాంపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 7న ట్రాఫిక్ విధుల్లో ఉన్న హోంగార్డు రవీందర్ హెల్మెట్ లేకుండా, రాంగ్‌రూట్‌లో వస్తున్న ద్విచక్రవాహనాన్ని కెమెరాలో చిత్రీకరించారు. దీంతో ఆగ్రహించిన వాహనదారుడు పోలీసులతో వాగ్వాదానికి దిగి దుర్భాషలాడినట్లు పోలీసులు తెలిపారు. అతనితో ఉన్న మహిళ కూడా పోలీసులను దూషిస్తూ వీడియో తీసినట్లు పేర్కొన్నారు. అనంతరం దంపతులు ద్విచ ్క్రవాహనంపై అక్కడి నుంచి వెళ్లిపోయారు. హోంగార్డు ఫిర్యాదుతో నాంపల్లి పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు. సెప్టెంబర్ 8న నిందితుడు మహమ్మద్ రిజ్వాన్ (28)ను అరెస్ట్ చేసి, ఘటనకు ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విధుల్లో ఉన్న పోలీసు లను బెదిరించడం, దాడి చేయడం లేదా విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.




# రామప్ప దేవాలయంను సందర్శించిన సౌత్ కోరియన్

**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08( పీపుల్స్ న్యూస్**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం దక్షిణ కోరియా దేశానికి చెందిన జోంగ్ సీ పార్క్ హసందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ బ్యుటిఫుల్ టెంపుల్ రామప్ప అని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, శ్రీకాంత్, బద్రు,దేవాదాయ, పురావస్తు,టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.





# మాదాపూర్‌లో నిషేధిత వేప్స్ స్వాధీనం

## షాపులో సోదాలు.. ఉద్యోగి అదుపులో



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**
నిషేధిత ఈ–సిగరెట్లు, వేప్స్ అక్రమ విక్రయాలపై మాదాపూర్ పోలీసులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సెప్టెంబర్ 7న మాదాపూర్ ాఊా ఆధ్వర్యంలోని ఈగల్ టీమ్ మెట్రో పిల్లర్ నంబర్ 1762 సమీపంలోని 'ది స్మోక్ షాప్'లో సోదాలు చేపట్టింది. సోదాల్లో షాప్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న అబూబకర్ సిద్దీక్ ఎం. (26) వద్ద నుంచి వివిధ బ్రాండ్లకు చెందిన నిషేధిత ఈ–సిగరెట్లు, వేప్స్, పాడ్స్, కార్ట్రిడ్జ్‌లు, నికోటిన్ పౌచ్‌లతో పాటు రూ.72,500 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, పేటీఎం క్యూఆర్/యూపీఐ వివరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాట్సాప్ ద్వారా ఆర్డర్లు తీసుకుని, యూపీఐ చెల్లింపులు స్వీకరించి రాపిడో, పోర్టర్ వంటి డెలివరీ సేవల ద్వారా వేప్స్ సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్లలో వేప్స్ విక్రయాలకు సంబంధించిన వాట్సాప్ చాట్స్, డెలివరీ లావాదేవీలను గుర్తించినట్లు పేర్కొన్నారు. షాప్ యజమాని అబ్దుల్ సఫ్వాన్, ఉద్యోగి అబూబకర్ సిద్దీక్‌తో పాటు సరఫరాదారుల పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మైనర్లకు నిషేధిత వేప్స్ విక్రయించారా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది. నిషేధిత ఈ–సిగరెట్ల నిల్వ, విక్రయాలు, సరఫరాపై కఠిన చర్యలు తప్పవని మాదాపూర్ పోలీసులు తెలిపారు.

# కేటీఆర్ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి

- మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్
- ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయలేరు -- ప్రజల కోసం మరింత బలంగా పోరాడుతాం
- ఒక్క కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే వేలాది గొంతులు ప్రశ్నిస్తాయి....



**బాలానగర్ సెప్టెంబర్ 09 ( పీపుల్స్ న్యూస్)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, నిర్బంధాల ద్వారా అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుల ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ప్రజల తరఫున నిలబడి ప్రశ్నించే నాయకుల గొంతులను పోలీసు చర్యలతో అణచివేయాలని చూడటం సరికాదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం విమర్శలను, ప్రజల ప్రశ్నలను ఎదుర్కొని సమాధానం చెప్పాలి తప్ప.. అరెస్టులు, నిర్బంధాలతో ప్రతిపక్ష స్వరాలను అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానమని అన్నారు.

**-- ఒక్క కేటీఆర్ అరెస్ట్‌తో ప్రశ్నలు ఆగవు........**

"ప్రజల కోసం ప్రశ్నించే నాయకుడిని అరెస్ట్ చేస్తే ప్రశ్నలు ఆగవు.. ఒక్క కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే వేలాది గొంతులు మరింత బలంగా ప్రశ్నిస్తాయి" అని ముద్దం నర్సింహ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు, ప్రజల హక్కులు, ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించడం రాజకీయ నాయకుల బాధ్యత అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికి కూడా సమానమైన ప్రాధాన్యత ఉంటుందని, ప్రతిపక్షం ప్రశ్నించడం ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు జవాబుదారీగా నిలబెడుతుందని పేర్కొన్నారు.

**-- అధికార అహంకారంతో వ్యవహరించవద్దు.....,...**

అధికారం ఉందనే అహంకారంతో ప్రతిపక్ష నేతలపై పోలీసు వ్యవస్థను ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. ప్రభుత్వ విధానాలను విమర్శించే వారిని, ప్రజల తరఫున ప్రశ్నించే వారిని భయపెట్టడం ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను సహనంతో స్వీకరించడం, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పడం, ప్రతిపక్షానికి గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు, చేపడుతున్న పాలనపై ప్రజలు ప్రశ్నించినప్పుడు వాటికి సమాధానం చెప్పాల్సిందేనని పేర్కొన్నారు. కేటీఆర్ అరెస్టును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా నిలబడతారని ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. నిర్బంధాలతో ప్రజల గొంతులను మూయించలేరు. ప్రజల కోసం ప్రశ్నించే స్వరం మరింత బలంగా వినిపిస్తుంది. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతాం" అని ముద్దం నర్సింహ యాదవ్ స్పష్టం చేశారు.

# అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌పై దాడి

## - ప్లాస్టిక్ కుర్చీలతో కొట్టినట్లు ఫిర్యాదు.. మాధాపూర్‌లో కేసు

**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**
అపార్ట్‌మెంట్ గేటు మూసివేసిన విషయమై వాచ్‌మెన్‌లతో జరిగిన వాగ్వాదం దాడికి దారితీసిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 7న రాత్రి 8:45 గంటల సమయంలో ట్రెండ్స్ ఆస్పైర్ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న కాడ దుర్గ, వెంకటరమణ విధుల్లో ఉన్నారు. అపార్ట్‌మెంట్ గేటు మూసివేసిన విషయమై ఆరో అంతస్తులోని ఓ సంస్థకు చెందిన వ్యక్తులు వారితో వాగ్వాదానికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో శివ సాయి, కృష్ణ, స్వామి, జితేంద్ర అనే నలుగురు వ్యక్తులు వెంకటరమణను దుర్భాషలాడుతూ ప్లాస్టిక్ కుర్చీలతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అడ్డుకునేందుకు ప్రయత్నించిన దుర్గను కూడా పక్కకు తోసినట్లు తెలిపారు. దాడిలో వెంకటరమణ తలకు గాయమైనట్లు పోలీసులు పేర్కొన్నారుబాధితుడి ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హైదరాబాద్‌లో పీడీఐ టెక్నాలజీస్ సీటీఓ రఘు బొంగుల పర్యటన

**ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహంపై ఉద్యోగులతో కీలక సమావేశం**





**శేర్లింగంపల్లి : ప్రతినిధి శ్రావణ్ కుమార్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**
రిటైల్, పెట్రోలియం రంగాలకు టెక్నాలజీ పరిష్కారాలు అందిస్తున్న పీడీఐ టెక్నాలజీస్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రఘు బొంగుల హైదరాబాద్‌లో పర్యటించారు. సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు మాదాపూర్ జూబ్లీ ఎన్‌క్లేవ్‌లోని ఎస్‌వీజీ బిల్డింగ్‌లో ఉన్న సంస్థ హైదరాబాద్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భారత ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన రఘు బొంగుల సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహంపై వివరించారు. ఉత్పాదకత పెంపు, వేగవంతమైన ఉత్పత్తి అభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత మెరుగుదల, కస్టమర్ కేంద్రిత సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏఐతో పాటు అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతలను ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో సమగ్రంగా వినియోగించడం ద్వారా సంస్థ సామర్థ్యాలను మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్ కీలక టెక్నాలజీ కేంద్రంహైదరాబాద్, చెన్నై, బెంగళూరు కార్యాలయాల్లో కలిపి సుమారు 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని పీడీఐ టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెంటర్ హెడ్ రవి మొచర్ల తెలిపారు. భారత్ సంస్థకు ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. భారత బృందాలను మరింత విస్తరించడంతో పాటు గ్లోబల్ ఉత్పత్తుల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని రవి మొచర్ల తెలిపారు. పీడీఐ టెక్నాలజీస్ భవిష్యత్ ప్రణాళికల్లో హైదరాబాద్ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని వెల్లడించారు.

# కేసీఆర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యల నేపథ్యంలో చందానగర్ పోలీసులకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



**శేర్లింగంపల్లి : సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బహిరంగంగా హాని కలిగించేలా, మరణాన్ని కోరుతూ వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేర్లు వెల్లడించని ఇతర వ్యక్తులపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు చందానగర్ మాజీ కార్పొరేటర్, న్యాయవాది బొబ్బా నవతారెడ్డి చందానగర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి చందానగర్ సీఐ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (దీహా), 2023లోని సెక్షన్లు 196, 351(3), 352, 353, 61 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ఆమె కోరారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులపై బాధ్యతారహితంగా, హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఆమె పోలీసులను కోరారు. ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బుధవారం,
సెప్టెంబర్ 09, 2026
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# క్రీడలతోనే ఆత్మవిశ్వాసం, మానసిక దృఢత్వం

- లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు మాచిడి మహేందర్ గౌడ్
- ముగిసిన రామగుండం వెస్ట్ మండల స్థాయి SGFI క్రీడా పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం











**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్):** క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు లయన్ మాచిడి మహేందర్ గౌడ్ అన్నారు. రామగుండం వెస్ట్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ (SGFI) క్రీడా పోటీల ముగింపు ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, స్నేహభావం, జట్టుగా పనిచేసే తత్వం అలవడుతాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఆటల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందన్నారు. అనంతరం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెమెంటోలు, మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఈటీలు జావిద్, విజయ్ కుమార్, పలువురు కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వారం రోజులు ములుగు జిల్లా గడ్డపై కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనపై సమర శంఖం పూరించిన బిఆర్ఎస్ పార్టీ సైనికులు అందరికీ కృతజ్ఞతలు

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08(పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ఉద్యమకారులకు మహిళలకు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులకు గ్రామస్థాయి కార్యకర్త నుండి మొదలుకొని జిల్లా నాయకుల వరకు ప్రతి ఒక్కరకు పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలుబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు గ్రామస్థాయి కార్యకర్త నుండి ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి వారం రోజులు పోరాట కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో సమిష్టిగా ప్రతి ఒక్కరం కృషిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోకుండా తప్పించుకుని తిరుగుతున్న నాయకులను గ్రామ గ్రామాన నిలదీద్దాం ప్రజలకు అండగా నిలుద్దాం ప్రజా సమస్యలపై పోరాడుదాం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దమనకాండపై ప్రభుత్వం వైఖరిని నిరసించడానికి ప్రతి ఒక్కరం కలిసికట్టుగా కదులుదాం రాబోయే రోజుల్లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి కేసిఆర్ ని ముఖ్యమంత్రిని చేసే లక్ష్యంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆకాంక్షించారు..బి

## గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి...

- భద్రత, బందోబస్తు ఏర్పాట్లకు ముందస్తు సమాచారం తప్పనిసరి.
- మెదక్ జిల్లా ఎస్పీ. డి . వి. శ్రీనివాస రావు ఐపీఎస్





**మెదక్ సెప్టెంబర్ 08** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని కోరారు. మండపాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయడం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాట్లు సులభతరం అవుతాయని తెలిపారు. ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదుకు ఎలాంటి రుసుము లేదని పేర్కొన్నారు. నిర్వాహకులు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా http://policeportal.tspolice.gov.in/index.htm వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి, దరఖాస్తును సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు అందించాలని సూచించారు. మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటి డ్రమ్ములు, ఇసుకను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మండపాలు, శోభాయాత్రల్లో డీజేలు, టపాసులు వినియోగించరాదని, ఇతరుల మనోభావాలను కించపరిచే నినాదాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# మహిళా ఎమ్మెల్యేల అవమానంపై చందనగర్‌లో నిరసన

- కళ్లకు గంతలు కట్టుకుని మహిళల వినూత్న ఆందోళన
- సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి సీఎం క్షమాపణ చెప్పాలి: బొబ్బా నవతారెడ్డి









**శేర్లింగంపల్లి : సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)** అసెంబ్లీలో సీనియర్ మహిళా శాసనసభ్యులు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరును నిరసిస్తూ చందనగర్‌లో మహిళలు ఆందోళన చేపట్టారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు కళ్లకు నల్లటి గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా?**

ఈ సందర్భంగా బొబ్బా నవతారెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ మహిళా నేతలను ఉద్దేశించి అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఆరోపించారు. ఇది కేవలం సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు సంబంధించిన అంశం కాదని, తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నించినప్పుడు ముఖ్యమంత్రి బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సి ఉండగా, వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె విమర్శించారు. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏమిటో ఈ ఘటనతో స్పష్టమైందని ఆరోపించారు.

**బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

మహిళా నేతలను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు బేషర తుగా క్షమాపణ చెప్పాలని బొబ్బా నవతారెడ్డి డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే మహిళలను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రవ్యా ప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆమె ప్రకటించారు.

ఈ నిరసన కార్యక్రమంలో వరలక్ష్మి, శభన, శరీన్, శోభ, రాధతో పాటు నాయకులు కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, సంగారెడ్డి, రాజన్న, రామకృష్ణ గౌడ్, అల్లాఉద్దీన్, శివరాజ్, చందర్ రావు, గౌస్, అంజి, శేఖర్ తదితరులు, స్థానిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేంసూర్ మండల బిజెపి నాయకుల అరెస్టు





**ఖమ్మం సెప్టెంబర్ 8** వేంసూర్ మండలం బిజెపి నాయకుల ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ఫీజుల బకాయి బిజెపి లడాయి ధర్నా కార్యక్రమాన్ని కి వెళ్ళకుండా ముందస్తు అరెస్టు చేసిన వేంసూర్ పోలీసులు ఇలాంటి అరెస్ట లు ఉద్యామాలను అపలేవని బిజెపి నాయకులు అన్నారు బిజెపి కార్యకర్తలు ను చూస్తే ఈ ప్రభుత్వానికి ఇంత ఉలిక్కి పాటు ఎందుకో ప్రజలు గమనిస్తున్నారు అని ఈసారి భారతీయ జనతా పార్టీ తోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్సా రాంబాబు అన్నారు అరెస్టు అయిన వారిలో సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలక్రిష్ణ రెడ్డి యువ మోర్చా మండల అధ్యక్షులు ధూపాటి వంశీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కిన్నెర మహేష్ మండల కార్యదర్శి బండి వెంకటరెడ్డి ఉన్నారు.

# పరిశ్రమల భద్రతకు పటిష్ట చర్యలు

- సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి
- వలస కార్మికుల వివరాలు, పూర్వ చరిత్రను ధృవీకరించుకోవాలి: డీసీపీ చింతమనేని శ్రీనివాస్





**సైబరాబాద్ కమిషనరేట్ :క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)** పరిశ్రమల భద్రత, నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయడంపై శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బొల్లారం ఇండస్ట్రియల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి నిరంతర పర్యవేక్షణపై డీసీపీ పరిశ్రమల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. కంపెనీల్లో పనిచేస్తున్న వలస కార్మికుల వ్యక్తిగత వివరాలను సేకరించడంతో పాటు వారి పూర్వ చరిత్రను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. పరిశ్రమల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని డీసీపీ సూచించారు. పరిశ్రమల భద్రత విషయంలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఐడీఏ బొల్లారం సీఐ వి. సుధీర్ కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు, కార్యదర్శి రాయుడు, మైలాన్ కంపెనీ యాజమాన్య ప్రతినిధులతో పాటు పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా?: బీజేపీ దేవరకొండ మండల ఉపాధ్యక్షులు కడ్తాల బాలస్వామి



**దేవరకొండ 08 సెప్టెంబర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తన 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల ఉపాధ్యక్షులు కడ్తాల బాలస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తున్న బీజేపీ నేతలను అరెస్టు చేయడం ప్రభుత్వ అనాలోచిత విధానాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు అని, ప్రజల సమస్యలపై పోరాడటం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. పాలనలోని లోపాలను ఎత్తిచూపుతున్న బీజేపీ గొంతును నిర్బంధాలు, అరెస్టులతో అణచివేయాలని చూస్తే అది ఎప్పటికీ సాధ్యం కాదన్నారు."అరెస్టులు చేయవచ్చు.. కానీ మా ప్రశ్నలను ఆపలేరు. అడ్డంకులు సృష్టించవచ్చు.. కానీ ప్రజా పోరాటాన్ని ఆపలేరు" అని బాలస్వామి తేల్చిచెప్పారు. ప్రజల పక్షాన, ప్రజా సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ పోరాటం మునుముందు కూడా మరింత ఉధృతంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: చందంపేటలో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**దేవరకొండ 08 సెప్టెంబర్ () :** నిండు అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య తీరుపై బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తీవ్రస్థాపనలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చందంపేట పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ?శాసనసభలో మాజీ ముఖ్యమం త్రి అని కూడా చూడకుండా సభ్యత మరిచి మాట్లాడిన ఎమ్మెల్యే శంకరయ్యను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, బాధ్యతారహితం గా ప్రవర్తించిన శంకరయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో చందంపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు జర్పుల లోక్యానాయక్, సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, గోసుల శివశంకర్, అందుగుల సైదులు, ఉప సర్పంచ్ జబ్బు శ్రీశైలం యాదవ్, ముడుదండ్ల మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ సునీత, బాలవర్ధిరాజు, యాదగిరి, రమేష్ గోపాల్, శేఖర్, ఆంజనేయులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చినారుకు గడ్డి మందు పిచికారి చేసిన దుండగులు

**- కన్నీరు మున్నీరు అవుతున్న రైతు**



**కన్నాయిగూడెం సెప్టెంబర్ 8**

కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామంలో అంబాల సత్యమ్మ/సమ్మయ్య వ్యవసాయ రైతు 30000 రూపాయల పెట్టీ మిర్చి గింజలు తెచ్చి విత్తనం వేశారు 15 రోజులు అవుతుంది ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మిర్చి నారుపై గడ్డి మందు కొట్టడంతో మిర్చి నారు అంత చనిపోవడం జరిగింది. ఉదయం రైతువచ్చి చూడగానే నారు అంత చనిపోయి ఉంది అప్పుచేసి మిర్చి గింజలు కొనుక్కొని వచ్చిన మళ్లీ ఎలా నేను పంట వేసేది ఎలా అని రైతు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు గడ్డి మందు పిచికారి చేసిన వారిని పట్టుకొని శిక్షించాలి. మాకు న్యాయం జరిగేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా భోజనం వితరణ



**మధిర సెప్టెంబర్ 8**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవా ఫౌండేషన్ లో వేమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి శ్రీమతి స్రవంతి రెడ్డి గార్ల కుమారుడు రేణు శ్రీ తమ్ముడు ఉత్తేజే రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు జరిగిందిఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వెంకటేశ్వర రెడ్డి స్రవంతి కి ప్రత్యేక ధన్యవాదాలు ఉత్తేజ్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని రేణు శ్రీ ఉ ఉత్తేజ్ రెడ్డి బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుని కోరుకున్నారుమధిర రెస్క్యూటీంఆదరణఫౌండేషన్9963115303 నిస్సి

## పడకేసిన పారిశుధ్యం



**కన్నాయిగూడెం/సెప్టెంబర్ 8**

కన్నాయిగూడెం మండలంలో గల లక్ష్మీపురం గ్రామపంచాయతీలో డ్రైనేజీ కాలువ చెత్త చెదారంతో గ్లాసులతో పారిశుద్ధ్య లోపం వెంబడిస్తుంది ప్లాస్టిక్ మహమ్మారిని తరిమేసే పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ పారిశుద్ధ లోపాన్ని ఎప్పుడు అరికడతారు. ప్లాస్టిక్ చెత్త కాగితాలు రోడ్డు పక్కనే ఉండడంతో గాల్లోకి ఎగిరిన గ్లాసులు వచ్చిపోయే వాహనదారుల మీద పడి ఇబ్బంది కలిగిస్తున్నాయి ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ స్పందించి పారిశుద్ధ లోపాన్ని అరికట్టి గ్రామస్తులకు వాహనదారులకు బాసటగా నిలవాలని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనను ఎండగడతాం

- హామీలను తక్షణమే అమలు చేయాలి: బీఆర్ఎస్ నేతలు
- తుకారాంగేట్‌లో భారీ నిరసన.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం







**అడ్డగుట్ట : సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తుకారాంగేట్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపిస్తూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

**అక్రమ కేసులతో వేధిస్తున్నారంటూ ఆరోపణ**

ఈ సందర్భంగా లింగాని ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత మరింత పెరుగుతుందని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాలను బీఆర్ఎస్ నిరంతరం ప్రజల ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయకుమారి, లింగాని శ్రీనివాస్, నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, మనోహర్, దాసరి శ్రీనివాస్, వసంత, ఎల్లయ్య, దేవయ్య, శ్రీరాములు, అమర్, మోహన్, కిట్టు, మహమ్మద్, మల్లేష్, రామప్ప, నర్సింగ్, సంతోష్, శివకుమార్, వెంకటేష్, సురేందర్, రవి, రాజు, మహేందర్, శంకర్, రమేష్, అయోధ్య, బాలరాజు, సుధాకర్, రామస్వామి, శ్రీశైలం, అల్లా బక్షీ, విజయ, భాగ్య, వెంకటలక్ష్మి, రమా, బాలమణి, ఇందిరా, వసంత తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల కీలక మార్గదర్శకాలు

- డీజేలకు నో.. రాత్రి 10 గంటల తర్వాత మైక్‌లు, లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదు
- మండపాల్లో సీసీ కెమెరాలు, వాలంటీర్ల కాపలా తప్పనిసరి








**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)**

వినాయక చతుర్థి ఉత్సవాల నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఏసీపీ టి. శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్యతో పాటు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

**మండపాల వద్ద నిబంధనలు తప్పనిసరి**

మండపాల నిర్వాహకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా పూర్తి వివరాలతో సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. మండపాల వద్ద, నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సిస్టమ్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు.

మైక్ సెట్లు, లౌడ్‌స్పీకర్లను రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఆ తర్వాత ఎలాంటి శబ్ద పరికరాలు ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. ఒక్కో మండపం వద్ద గరిష్టంగా రెండు సౌండ్ బాక్సులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.

**సీసీ కెమెరాలు, వాలంటీర్ల కాపలా**

భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి గణేష్ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు సూచించారు. రాత్రి వేళల్లో ఉత్సవ కమిటీకి చెందిన వాలంటీర్లు మండపం వద్దే ఉండి భద్రతను పర్యవేక్షించాలని తెలిపారు.అగ్నిప్రమాదాల నివారణకు మండపాల వద్ద తగినంత ఇసుక, నీటిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**రహదారులకు ఆటంకం కలిగించొద్దు**

ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలు వెళ్లేందుకు తగినంత మార్గం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.మండపాల వద్ద, నిమజ్జన ఊరేగింపుల్లో బాణసంచా కాల్చడాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా ఇతర సమస్యలు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని పోలీసులు కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాతా మధు వ్యాఖ్యలు దుర్మార్గం: దర్గా కరుణాకర్

- రాజ్యాంగ వ్యవస్థను, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం తగదు
- తాతా మధును అనర్హుడిగా ప్రకటించాలి.. కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి



బాలానగర్ సెప్టెంబర్ 09 ( పీపుల్స్ న్యూస్)
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను ప్రకాశ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్గా కరుణాకర్ తీవ్రంగా ఖండించారు. శాసన సభాపతి వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం ప్రజాస్వామ్య వ్యవస్థను, సభా మర్యాదలను అవమానించడమేనని ఆయన అన్నారు. దళిత నాయకత్వాన్ని అవమానించే ధోరణికి నిదర్శనం. భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన శాసన సభాపతి పీఠంపై ఆసీనులైన దళిత నాయకుడిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ పార్టీ అహంకార వైఖరిని ప్రతి బింబిస్తోందని దర్గా కరుణాకర్ విమర్శించారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో, దళిత నాయకత్వం ఎదుగుతుండటాన్ని ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. స్పీకర్ కుటుంబ సభ్యులను, ముఖ్యంగా ఆయన తల్లిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనను కేవలం ఒక రాజకీయ పార్టీకి లేదా ఒక వ్యక్తికి సంబంధించిన అంశంగా చూడకూడదని ఆయన అన్నారు. ఇది తెలంగాణ సమాజం మొత్తం ఖండించాల్సిన విషయం అని పేర్కొన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి అవమానం"శాసనసభా ప్రాంగణంలోనే సభాపతిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం అత్యంత తీవ్రమైన విషయమని దర్గా కరుణాకర్ అన్నారు. స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను అవమానించే వ్యాఖ్యలు చేయడం సభా గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినట్లేనని ఆయన పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల పట్ల కనీస గౌరవం, సభా సంప్రదాయాలను ప్రతి రాజకీయ నాయకుడు పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

-- సభా మర్యాదలు కాపాడాలి........
శాసనసభలో సభ్యులు ఉపయోగించే భాషకు, సభాపతి పట్ల వ్యవహరించే తీరుకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుందని దర్గా కరుణాకర్ అన్నారు. సభా మర్యాదలను ఉల్లంఘించే విధంగా వ్యవహరించిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, తాతా మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ప్రతిపక్ష నాయకత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని, సంబంధిత సభ్యుడిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సభా గౌరవాన్ని కించపరిచిన సభ్యుడిని వెంటనే అనర్హుడిగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

-- ఆయన వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలి....
ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే స్పందించి తెలంగాణ ప్రజలకు, శాసనసభకు క్షమాపణ చెప్పాలని దర్గా కరుణాకర్ డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహించే పరిస్థితులు ఏర్పడకుండా పార్టీ నాయకత్వం బాధ్యత వహించాలని సూచించారు."రాజకీయాలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ రాజ్యాంగ సంస్థల గౌరవం, శాసనసభ ప్రతిష్ఠ, ప్రజాస్వామ్య విలువలు శాశ్వతం. వాటిని కించపరిచే ఎలాంటి వ్యాఖ్యలనైనా సహించేది లేదు" అని దర్గా కరుణాకర్ స్పష్టం చేశారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాతా మధు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయం

-- బీఆర్ఎస్ నాయకులకు ప్రజాస్వామ్యం, దళితుల పట్ల గౌరవం లేదు: డీసీసీ కార్యదర్శి వినయ్ ముదిరాజ్



బాలానగర్ సెప్టెంబర్ 09 ( పీపుల్స్ న్యూస్)
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను డీసీసీ కార్యదర్శి వినయ్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా వినయ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై, దళితుల పట్ల కనీస గౌరవం కూడా లేదని విమర్శించారు. రాజకీయంగా విభేదాలు ఉండవచ్చని, అయితే రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం సరికాదన్నారు. శాసనసభ స్పీకర్ స్థాయిని కూడా గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ సంస్కృతిని తెలియజేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు, అభిప్రాయ భేదాలకు అవకాశం ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ తీరు మార్చుకోకుండా ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పట్ల ప్రతి రాజకీయ నాయకుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వినయ్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# పీసీపీఎన్‌డీటీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- భ్రూణ లింగ నిర్ధారణకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: డీఎంహెచ్‌ఓ ఆనంద్









మేడ్చల్-మల్కాజిగిరి : సెప్టెంబర్ 8 (పీపుల్స్ న్యూస్)
పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ హెచ్చరించారు. రాష్ట్ర స్థాయి పీసీపీఎన్‌డీటీ టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో గుర్తించిన ఉల్లంఘనల నేపథ్యంలో జోడిమెట్ల ఎక్స్‌రోడ్, పోచారం ప్రాంతంలోని అన్ష్ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పీసీపీ ఎన్‌డీటీకి సంబంధించిన రికార్డులు, నెలవారీ నివేదికలు, రిజిస్టర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, నిర్దేశిత ప్రమాణాలు, ప్రోటోకాల్స్‌ను అధికారులు పరిశీలించారు. కేంద్రం నిబంధనల ప్రకారం సేవలు అందుతున్నాయా, రిజిస్ట్రేషన్ చెల్లుబాటులో ఉందా, తప్పనిసరి రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు లింగాన్ని నిర్ధారించడం, వెల్లడించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలాంటి చర్యలు ఆడ శిశువులపై వివక్ష, భ్రూణహత్యలకు దారితీస్తాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. వైద్య సేవలను ఆసరాగా చేసుకుని ప్రజలను, ముఖ్యంగా మహిళలను దోపిడీ చేసే విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్ట అమలుపై నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ కొనసాగుతాయని తెలిపారు. తనిఖీలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, డిప్యూటీ డెమో వసంత రెడ్డి పాల్గొన్నారు.

# 11 ఏళ్ల తర్వాత తల్లిదండ్రుల చెంతకు బాలిక.

- ఆధార్ నంబర్‌తో తల్లిదండ్రుల ఆచూకీ గుర్తింపు..
- జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి...



మెదక్, సెప్టెంబర్ 08
ఇంటి నుంచి తప్పిపోయి 11 ఏళ్లుగా సంరక్షణ ఆశ్రమంలో ఉంటున్న మానసిక వైకల్యంతో బాధపడుతున్న బాలికను జిల్లా సంక్షేమ శాఖ అధికారులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఆధార్ నమోదు ద్వారా తల్లిదండ్రుల ఆచూకీ గుర్తించి బాలికను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తెలిపారు. ఆమె వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మునుగోడు మండలానికి చెందిన దంపతుల కుమార్తె 11 ఏళ్ల క్రితం ఇంటి నుంచి తప్పిపోయింది. అనంతరం మెదక్ జిల్లాలోని బేతాని సంరక్షణ ఆశ్రమంలో చేరి అప్పటి నుంచి అక్కడే ఆశ్రయం పొందుతోంది. బాలికకు ఆధార్ కార్డు లేకపోవడంతో ఆధార్ నమోదు చేయించేందుకు అధికారులు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ దరఖాస్తు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. చివరకు మాదాపూర్‌లోని ఆధార్ కేంద్రంలో బాలిక వివరాలను నమోదు చేయగా ఆధార్ నంబర్ జారీ అయిందన్నారు.
ఆధార్ నంబర్ ఆధారంగా బాలిక తల్లిదండ్రుల వివరాలను గుర్తించి, వారిని మెదక్‌కు పిలిపించి బాలికను వారి సంరక్షణకు అప్పగించినట్లు హేమ భార్గవి వెల్లడించారు. 11 ఏళ్ల తర్వాత తమ కుమార్తెను తిరిగి చూసుకోవడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్, సరిత, మంజుల, బేతాని ఆశ్రమ సోషల్ వర్కర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థుల భారీ ర్యాలీ

-- బాలానగర్‌లో ఘనంగా అవగాహన కార్యక్రమం.. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్న సందేశం



బాలానగర్ సెప్టెంబర్ 09 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో అక్షరాస్యత, విద్య ప్రాముఖ్యతను తెలియజేసే పలకలు, నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ అరుణ జ్యోతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ కె. వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎం.హరీష్ చంద్ర, ఉపాధ్యాయు రాలు శిరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి "అందరికీ విద్య -- అందరికీ అక్షరాస్యత", "విద్యతోనే అభివృద్ధి", "బాలలందరూ బడిలో ఉండాలి", అక్షరాస్యతే సమాజ ప్రగతికి పునాది" వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించారు. బాలానగర్ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతూ విద్య ప్రాధాన్యతను ప్రజలకు వివరించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి మాట్లాడుతూ ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అక్షరాస్యత పెరిగినప్పుడే ప్రజల్లో సామాజిక, ఆర్థిక, ఆరోగ్య పరమైన అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. పేదరికం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వంటి సమస్యలను అరికట్టడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థుల ఉత్సాహభరిత నినాదాలతో ర్యాలీ కొనసాగడంతో స్థానికులు కూడా ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొం దించడంతో పాటు, విద్య పట్ల తల్లిదండ్రులు, ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కె. వెంకటయ్య డ్యూటీ ఉపాధ్యాయులతో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి బడిబాట కార్యక్రమం జూన్ 3 నుండి జూన్ 19 వరకు నిర్వహించీనా కార్యక్రమంలో మంచి స్పందన వచ్చిందని అన్నారు. ముఖ్యంగా బాలనగర్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 240 విద్యార్థులే ఉండేవారని ఇప్పుడు 300 మంది వరకు విద్యార్థులు ఉన్నారని హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచడానికి మరియు బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించడానికి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతి ఏటా బడులు పునఃప్రారంభం కావడానికి ముందు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అడ్డగూడూరు బీఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




అడ్డగూడూరు, సెప్టెంబర్ 08 - :
కేసీఆర్ ఫామ్ వద్ద కాంగ్రెస్ నేతల "కేసీఆర్ చావు డప్పు" పిలుపును అడ్డుకోవడానికి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను అడ్డగూడూరు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి మరియు సర్పంచ్ లు అయిన పూజారి వనజ సైదులు గౌడ్ (అడ్డగూడూరు), మందుల రేణుక కిరణ్ (చౌళ్ళ రామారం) లతో పాటుబీఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్, బీఆర్ఎస్ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, బీఆర్ఎస్ మండల నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, దాసరి బాలరాజు, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, తలపాక మహేష్, గజ్జెల్లి బాబు, గూడెపు మహేష్, బండ మత్స్యగిరి, బాకి విజయ్ కుమార్, బాకి సురేష్ తదితరులను హౌస్ అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి నిర్బంధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్స్ సంతోష్ రెడ్డి, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో ఘనంగా స్వరమాధురి గ్రూప్ 5వ వార్షికోత్సవ వేడుకలు

**- నేటి తరానికి సంస్కృతి, పెద్దలను గౌరవించే గుణాలు నేర్పించాలి... గారపాటి చౌదరి**





**చింతలపూడి, సెప్టెంబర్ 8:** చింతలపూడిలో స్వరమాధురి గ్రూప్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక వికేయం ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీజేపీ నాయకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ 'స్వరమాధురి గ్రూప్' 5వ వార్షికోత్సవ వేడుకలు సమాజానికి ఐక్యతను, కుటుంబ బంధాల విలువను చాటిచెప్పాయని పేర్కొన్నారు. స్వరమాధురి కుటుంబ సభ్యుల ఆప్యాయతను, సంస్థ సాధించిన పురోగతిని కొనియాడారు. కేవలం 150 మంది సభ్యులతో ప్రారంభమైన గ్రూప్, నేడు వేలాది మంది సభ్యులతో విస్తరించడం ఆనందదాయకమని ఆయన తెలిపారు. సంఖ్య ఎంత పెరిగినా సభ్యుల మధ్య ఉండే పరస్పర ప్రేమ, ఆప్యాయతలు, కుటుంబ సభ్యుల వలె కలిసి ఉండాలని ఆకాంక్షించారు. భగవంతుడు ప్రతి ఒక్కరికీ ఒక బాధ్యతను ఇస్తాడని, తనకిచ్చిన శక్తిని నలుగురి సంక్షేమం కోసం, సమాజోపయోగం కోసం ఉపయోగించడమే తన ప్రయత్నమని స్పష్టం చేశారు. అందరి ఆశీస్సులతో ఈ సేవా మార్గంలో మరింత ముందుకు వెళ్తానని తెలిపారు. చింతలపూడి వేదికగా జరుగుతున్న ఈ వేడుకలకు బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం వంటి వివిధ ప్రధాన నగరాల నుంచి సభ్యులు తరలివచ్చి పాల్గొనడం స్వరమాధురి మాధుర్యం ఏ స్థాయిలో విస్తరించిందో తెలియజేస్తోందన్నారు. నేటి తరం పిల్లలకు కూడా సంస్కృతిని, పెద్దలను గౌరవించే గుణాలను, స్వీయ రక్షణను నేర్పించాలని పిలుపునిచ్చారు. కులాలు, వర్గాలుగా విడిపోతున్న ప్రస్తుత సమాజంలో హిందూ అందరం బంధువులం అనే భావనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన కోరారు. పార్టీలు, కులాలకు అతీతంగా హిందువులంతా ఒక్కటే అనే నినాదాన్ని గుండెల్లో నింపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తారెడ్డి, స్వరమాధురి ఫౌండర్ ఢ చైర్మన్ బొంతు ఉమామహేశ్వరరావు చౌదరి, సెక్రటరీ ముల్లంగి వెంకటేశ్వర రెడ్డి, ?ట్రెజరర్ శ్రీమతి ముల్లంగి విలాస కుమారి, ?జాయింట్ సెక్రటరీ శ్రీమతి బొల్లిన వెంకటలక్ష్మి , ?ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి పాతూరి జయలక్ష్మి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గ్రూప్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# నూతనంగా బాధ్యత లు చేపట్టిన భూపాలపల్లి ఎక్స్ ఐజ్ సూపరిండెంట్

**ములుగు సీఐ నీ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం**





**ములుగు :** కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన భూపాలపల్లి ఎక్స్ ఐజ్ సూపరిండెంట్ బి కిరణ్ ని ములుగు ఎక్స్ ఐజ్ సీఐ సుస్మిత ను మంగళ వారం మర్యాద పూర్వక కంగా కలిసి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈసందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్.లు మాట్లాడు తూములుగు జిల్లా లో కల్లు గీత కార్మికులు ఎదురుకుంటున్నసమస్య లు పరిష్కారం కొరకు కృషి చేయాలనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ములుగు పట్టణ నాయకులు గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ పైడి మల్లా మొగిలి గౌడ్ తో పాటు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీలో అక్రమాలు నిరూపిస్తే కూటమి ప్రభుత్వం తరపున తొలి రాజీనామా నేనే చేస్తా

**విజయవాడ, సెప్టెంబర్ 08, 2026**



- గాలి మాటలు, తప్పుడు ప్రచారాలు పక్కన పెట్టీ వాస్తవాలతో నిరూపించే సత్తా మీకు ఉందా జగన్?..రా...బహిరంగ చర్చకు మేం సిద్ధంగా ఉంటాం..:": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూటి ప్రశ్న- గురుపూజా దినోత్సవం నాడు పాఠశాలలో చొరబడి విద్యార్థుల ముందే ఉపాధ్యాయుడి కాలర్ పట్టుకుంటారా?? వైసిపి ఢ సాక్షి మీడియా గుండా గిరికి బుద్ధి చెబుతాం - దేశానికి సేవలు చేసిన మాజీ సైనికుడికి ఉపాధ్యాయ వృత్తి వస్తె అతన్ని వేధిస్తారా??. ఇదిగో అతని సర్టిఫికెట్ ఆధారాలు..ఎక్కడ చర్చకు పెడతారు చెప్పండి..
- మా యువ నాయకులు, డైనమిక్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విసిరిన సవాల్ కు వచ్చే దమ్ము ఎలాగో జగన్ కు లేదు..కనీసం ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ వేసిన బహిరంగ సవాల్ కి అయినా నువ్వు సిద్ధమా జగన్?..- మెగా డీఎస్సీ ద్వారా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- వేలాది మంది పేద కుటుంబాలు ప్రభుత్వ ఉద్యోగాలు పొందటం చూసి ఓర్వలేక పోతున్న సైకో జగన్ ఢ గొడ్డలి పార్టీ గ్యాంగ్ - వైసిపి తప్పుడు ప్రచారకులను ఇక తరిమి కొడతాం:" దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్..- అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు గారి తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే- 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో నిరుద్యోగ యువత కలలు సాకారం- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పారదర్శకంగా రిక్రూట్మెంట్ ప్రక్రియ- ఐదేళ్లు డీఎస్సీ వేయకుండా మోసం చేసిన వైసీపీకి ప్రశ్నించే నైతిక హక్కు లేదు- ఆంధ్రుల జీవనాడిపోలవరం ప్రాజెక్టును జగన్ హయాంలో విధ్వంసం చేశారు.. తిరిగి కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనాడు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నారు- వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు ఈనాడు సురక్షిత త్రాగునీరందిస్తుంది కూటమి ప్రభుత్వం- పట్టిసీమను పట్టిసీమ అని అవహేళన చేసిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడ?.. ఈనాడు సూపర్ ఎల్ నినో పరిస్థితుల్లో సైతం కృష్ణా ఆయకట్టుకు జీవ నాడిసాగునీరందిస్తున్న పట్టిసీమను నిర్మించిన సీఎం చంద్రబాబు నాయుడు గారి మహోన్నత నాయకత్వం, విజనరీ ఎక్కడ??.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత





**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 )**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రెండు రోజుల కిందట పునరుద్దరించినటువంటి సోమసూత్రాన్ని వారు పరిశీలించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిజం గైడ్ వెంకటేష్ టూరిస్ట్ పోలిసులు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# శత శాతం అక్షరాస్యతే ధ్యేయం

**'అక్షరాంధ్ర' కార్యక్రమంతో చీ= జిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దుతాం**
**... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**













**విజయవాడ: సెప్టెంబర్ 08,2026.**
జిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలో 60వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామూహిక వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా వ్యక్తి సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి కీలకమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత అందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. 'అక్షరాంధ్ర' కార్యక్రమంలో భాగంగా 2025--26 సంవత్సరానికి 97,047 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించగా, 96,686 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది 99 శాతం అక్షరాస్యతను సాధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. 2026--27 సంవత్సరానికి సంబంధించి 88,890 మంది నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన వారిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను శతశాతం అక్షరాస్యత దిశగా తీసుకెళ్లేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్షరాస్యత కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది, విద్యాశాఖ, వయోజన విద్యా విభాగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సమాజంలోని వివిధ వర్గాల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో సాధారణ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత కూడా ప్రతి ఒక్కరికీ అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలు, సమాచార సాంకేతికతను సద్వినియోగం చేసుకునేందుకు డిజిటల్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు డిజిటల్ పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "అక్షరాస్యత ప్రాముఖ్యత -- ప్రతి ఒక్కరి బాధ్యత" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు, అలాగే "డిజిటల్ యుగంలో డిజిటల్ అక్షరాస్యత" అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేత విద్యార్థులను అభినందించిన కలెక్టర్, అక్షరాస్యత ప్రాముఖ్యతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతరులు అక్షరాస్యత ఉద్యమ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి, వారికి అక్షరాస్యత అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, ఐసీడీఎస్ పి.డి ఎస్.కె రుక్సానా, వయోజన విద్యాశాఖ డి.డి జి.ప్రభాకర్, ఏ.డి. హాజీ బేగ్, సీడీఓ శ్రీకాంత్, హెచ్ఎం హనుమంతరావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.ప్రసాదరావు, ఎం.సింగయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇదిగో పత్రికా శైలిలో కుదించి, స్పష్టంగా రూపొందించిన వార్త:

**జగద్గిరిగుట్ట 280 డివిజన్ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా ఎర్ర నాగేష్**

**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 8**



జగద్గిరిగుట్ట 280 డివిజన్ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా ఎర్ర నాగేష్ ఎన్నికయ్యారు. సేవా యూత్ అసోసియేషన్ భవన్‌లో జిల్లా కో-ఇన్‌చార్జి ఎర్రమౌని యాదగిరి సమక్షంలో, మండల ఇన్‌చార్జి రాచమల్ల యాదగిరి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వేల్పుగొండ పరశురాములు, కార్యదర్శిగా గ్యార మహేష్, ఉపాధ్యక్షులుగా ఎర్ర సైదులు, బరపటి సైదులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఎర్ర యాకన్న, తిరుపతి, ఎర్ర వీరన్న, సలోని పాల్గొన్నారు. అలాగే ఎంఎస్పీ 280 డివిజన్ అధ్యక్షుడిగా మిరియాల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నరాల వీరస్వామి, అధికార ప్రతినిధిగా ఈదుల నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎర్ర నాగేష్ మాట్లాడుతూ జాతి సేవకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

హైదరాబాద్
బుధవారం, సెప్టెంబర్ 09, 2026
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడి యత్నం దుర్మార్గం - బీఆర్ఎస్ నాయకుల నిరసన

-చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మండల మాజీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి
-షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**దేవరకొండ 08 సెప్టెంబర్ ) :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ఫామ్‌హౌస్ పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ,వ్యక్తిగత దాడులకు పాల్పడటం,మాజీ ముఖ్యమంత్రి నివాసంపై దాడికి ప్రయత్నించడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆయన అన్నారు.ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపాం ఁ.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలికి, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి దాడులకు పాల్పడినా పార్టీ తరఫున చట్టపరంగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.కేసిఆర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు కె.శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,ధేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,సిమర్ల శ్రీను యాదవ్,దండేటికార్ ప్రసాద్,దాస్ నాయక్, వింజమూరి అబ్బయ్య,నల్ల శంకర్,చందర్ నాయక్,ధన్ రాజ్,ఆరెకంటి జంగయ్య, వింజమూరి లక్ష్మయ్య,వింజమూరి కళ్యాణ్, నర్సింహా, వింజమూరి శంకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో వరుస బైక్ దొంగతనాలకు చెక్.

నిందితుడి అరెస్ట్.. నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం.




**భద్రాచలం, సెప్టెంబర్.8,.**
భద్రాచలం పట్టణంతో పాటు దుమ్ముగూడెం ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.భద్రాచలం పట్టణంలో గత కొంతకాలంగా మోటార్ సైకిళ్ల చోరీలకు సంబంధించి అందిన ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ ఎస్ఐ బి. రామకృష్ణ తన సిబ్బందితో కలిసి మంగళవారం కూనవరం రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న సారపాక గాంధీనగర్‌కు చెందిన గుగులోత్ శ్రీను, తండ్రి భాను దేవాను పోలీసులు ఆపి వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. సరైన డాక్యుమెంట్లు చూపించకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాల్లో గత కొంతకాలంగా మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి మొత్తం నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై గతంలో కూడా పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.వాహనాల భద్రతపై అప్రమత్తంగా ఉండాలిమోటార్ సైకిల్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘాతో పాటు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ తెలిపారు. ప్రజలు తమ వాహనాల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా, వీలైనంత వరకు సురక్షిత ప్రదేశాల్లో నిలిపి ఉంచాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. అలాగే ప్రజలు తమ ప్రాంతాల్లో వీలైనంత వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు.

## రైజ్ వేదికపై రైజింగ్ ఏఐ స్టార్ మహిళలు..

- శిక్షణ పూర్తిచేసుకున్న ఏఐ 4 అష్యూర్ తొలి బ్యాచ్
- 31 మందిలో కొందరికి ఫుల్‌టైమ్ ఉద్యోగ అవకాశాలు
- మిగిలిన వారికి వర్క్ ఫ్రమ్ హోమ్, ఫ్రీలాన్స్ ఉపాధి
- సత్తా చాటిన మన స్వయం సహాయక సంఘాల మహిళలు
- సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లు అందజేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఆరెంజ్ ఎకానమీలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడి








**విజయవాడ, సెప్టెంబర్ 08, 2026**
గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళల్లో దాగిఉన్న కళాత్మక ప్రతిభకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో ఏఐ 4 అష్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. దీనిద్వారా తొలి విడతగా 31 మంది విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తితో మార్గదర్శిగా ముందుకొచ్చిన సింటిల్లా డిజిటల్ అకాడమీ సీఈవో కెంబూరు సతీష్ కుమార్ సహకారంతో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న 31 మందికి మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లను అందించే కార్యక్రమం జరిగింది. ఆన్‌లైన్ విధానంతో పాటు హైదరాబాద్‌లో ఆఫ్‌లైన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల్లో నలుగురికి సినిమాటిక్ ఏఐ విభాగంలో హైదరాబాద్‌లో ఫుల్‌టైమ్ ఉద్యోగాలు లభించగా మిగిలిన వారికి ఫ్రీలాన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతిని కలెక్టర్ అభినందిస్తూ, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త లక్ష్యానికి అనుగుణంగా మహిళల్లో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు రైజ్ ద్వారా నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.
ఏఐ కంటెంట్ క్రియేషన్, ఏఐ ఇమేజ్ జనరేషన్, ఏఐ వీడియో క్రియేషన్, ఏఐ వాయిస్ అండ్ ఆడియో, సోషల్ మీడియా మార్కెటింగ్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ తదితర నైపుణ్యాలను శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. ఓ అంచనా ప్రకారం ఇలాంటి నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలకు సంబంధించి లక్షలాది ఖాళీలు ప్రస్తుతం భారత్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని అందిపుచ్చుకోవాలంటే ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సృజనాత్మకత, ఆలోచనలు, నైపుణ్యాలు, కళలు, డిజిటల్ కంటెంట్ ద్వారా ఆర్థిక విలువను సృష్టించే ఆరెంజ్ ఎకానమీలో ఎన్‌టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు చేస్తున్న కృషిలో భాగంగా రైజ్ కేంద్రం ద్వారా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంటెంట్ క్రియేట్ ల్యాబ్‌ను కూడా అందుబాటులో ఉంచామని.. దీన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా సమష్టిగా అడుగులు వేస్తున్నామని.. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి, గౌరవ ఐటీ శాఖ మంత్రివర్యుల దిశానిర్దేశానికి అనుగుణంగా చొరవ చూపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వాములైన సింటిల్లా డిజిటల్ అకాడమీ సతీష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఆశల ఉషోదయానికి సరైన వేదిక రైజ్: కె.సతీష్ కుమార్, సింటిల్లా డిజిటల్ అకాడమీగ్రామీణ మహిళల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, ఆలోచనలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వాటిని ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు రైజ్ ఎంతగానో దోహదపడుతోందని సింటిల్లా సీఈవో కె.సతీష్ కుమార్ అన్నారు. జీవితంలో ఆశలు ఉదయించడానికి.. వాటిని నెరవేర్చుకునేందుకు ఇది వీలుకల్పిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవ, నిబద్ధత కార్యక్రమం విజయవంతానికి ముఖ్యకారణమన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏఐ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్, బ్రాండింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, డిజైన్, వీడియో ప్రొడక్షన్ వంటి నైపుణ్యాల్లో శిక్షణ అందించడం ద్వారా వారి ఆలోచనలకు కొత్త రూపం, వారి ఉత్పత్తులకు కొత్త మార్కెట్, వారి జీవితాలకు కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

- ప్లాస్టిక్‌కు దూరంగా.. పరిశుభ్రతకు చేరువగా ముందడుగు వేయాలి
- పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం
- స్వచ్ఛతా ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ











**విజయవాడ, సెప్టెంబర్ 08, 2026**
స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని.. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్రజలు, అధికారులు, సిబ్బందితో కలిసి నడిచారు. స్వచ్ఛతా ర్యాలీలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి.. చెత్తను సక్రమంగా నిర్వహించాలి అంటూ సందేశాలు ఇచ్చే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఉత్పత్తి అయ్యే చెత్తను సక్రమంగా వేరుచేసి నిర్వహించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చుని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ మొక్కలు నాటారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించి, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిశుభ్రత నుంచి గ్రామ పరిశుభ్రత.. గ్రామ పరిశుభ్రత నుంచి ఆరోగ్యకరమైన సమాజం.. ఆరోగ్యకరమైన సమాజం నుంచి స్వర్ణాంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, ఎంపీడీవో శకుంతుల, డీఎల్‌పీవో రాఘవన్, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాతో చారిత్రాత్మక పోరుకు
# జపాన్ జట్టు ప్రకటన



ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్, ఐసీసీ నంబర్ వన్ ర్యాంకర్ అయిన టీమ్ ఇండియాతో సెప్టెంబర్ 22న టోచిగిలోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే చారిత్రాత్మక టీ20 సమరానికి జపాన్ క్రికెట్ బోర్డు.. తమ జట్టును అధికారికంగా అనౌన్స్ చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నివేదిక ప్రకారం, ఈ మ్యాచ్ ముగిసిన రెండు రోజులకే నగోయాలో ఆరంభమయ్యే స్వదేశీ ఆసియా క్రీడల కోసం ఎంపిక చేసిన స్క్వాడ్‌నే ఈ మ్యాచ్ బరిలోకి దించుతున్నారు. జపాన్ తరఫున అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు కెండల్ కడోవాకి-ఫ్లెమింగ్ ఈ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. అతడితో పాటు 50కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞులైన ఇబ్రహీం తకాహాషి, డెక్లాన్ సుజుకి-మెక్‌కాంబ్ జట్టులో కీలకం కానున్నారు. ఆసియా క్రీడల నిబంధనలను దృష్టిలో ఉంచుకుని ఈ జట్టును సెలెక్ట్ చేయడంతో, ఐసీసీ అర్హత ఉన్నప్పటికీ గేమ్స్ నిబంధనల పరిధిలోకి రాని కొంతమంది ఆటగాళ్లను తప్పించాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ పరిణామం దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన యువ స్పిన్ ఆల్‌రౌండర్ జేక్ కుసుడ-నైర్న్‌కు మార్గం సుగమం చేసింది. 2013లో మొదటిసారి జపాన్‌కు ప్రాతినిధ్యం వహించిన సీనియర్ ఆటగాడు సుయోషి తకాడా మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. స్కూల్ క్రికెట్ బుకాట్సు ప్రోగ్రామ్‌ల ద్వారా వెలుగులోకి వచ్చిన వతారు మియాచి, మకోటో తానియామాలు ఈ లైనప్‌లో చోటు దక్కించుకున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం షేన్ వార్న్ బౌలింగ్ వీడియోలు చూస్తూ లెగ్ స్పిన్ నేర్చుకున్న తానియామా, తన ఆరాధ్య క్రికెటర్ జెర్సీ నంబర్ 23 ధరించి ఆడనున్నారు. ఈ అరుదైన మ్యాచ్ భారత్, జపాన్ దేశాల ద్వైపాక్షిక సంబంధాల 75 సంవత్సరాల వేడుకల్లో భాగంగా 'స్పోర్ట్ 75' పేరుతో నిర్వహిస్తున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయ్ తకైచిల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఇరు దేశాల ప్రజల మధ్య క్రీడా సంబంధాలను విస్తరించడానికి ఈ వేదిక ఉపయోగపడనుంది. భారత్‌తో పోరుకు ముందు జపాన్ సెప్టెంబర్ 19, 20 తేదీల్లో హాంకాంగ్‌తో రెండు టీ20లలో అమీతుమీ తేల్చుకోనుంది. ఆ తర్వాత ఆసియా క్రీడల్లో భాగంగా సెప్టెంబర్ 24న అఫ్గానిస్తాన్, 26న నేపాల్‌తో తలపడనుంది.మరోవైపు టీమ్ ఇండియా ఈ చారిత్రక పోరు కోసం శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శివం దూబే, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, వైభవ్ సూర్యవంశీలతో కూడిన దుర్భేధ్యమైన జట్టును ప్రకటించింది.

# రూమర్లకు చెక్ పెట్టిన
# రాహుల్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2027 మినీ వేలానికి ముందు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భవితవ్యంపై నెలకొన్న ఎండ్ కార్డు పడింది. గత 2026 సీజన్ ముగిసిన నాటి నుంచి ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్ల ట్రేడింగ్ గురించి పలు రకాల ప్రచారాలు జరిగాయి. ఇప్పటికే రిషభ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరగా, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వెళ్లే భారీ ట్రేడ్ అధికారికంగా స్పష్టమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాహుల్ కూడా వేరే ఫ్రాంచైజీలోకి వెళ్తాడనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే రాబోయే సీజన్‌లో తాను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫునే బరిలోకి దిగుతానని రాహుల్ స్వయంగా తేల్చిచెప్పాడు. ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ సోషల్ మీడియా వేదికగా రాహుల్‌ను ప్రశంసిస్తూ పెట్టిన పోస్ట్‌తో ఈ చర్చలకు తెరపడింది. రాహుల్‌ను అత్యుత్తమ క్లచ్ ప్లేయర్‌గా అభివర్ణించిన జిందాల్, ఫ్రాంచైజీతో ఇంకా సాధించాల్సింది చాలా ఉందని రాసుకొచ్చాడు. "కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు నిజమైన ఆస్తి. జట్టు ప్రయోజనాలను ఎల్లప్పుడూ ముందుంచే వ్యక్తి. రాబోయే సీజన్‌లో ఢిల్లీని గర్వపడేలా చేయడానికి కలిసి శ్రమిస్తాం" అని జిందాల్ పేర్కొన్నాడు. దీనికి రాహుల్ స్పందిస్తూ "థ్యాంక్స్, వచ్చే సీజన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని బదులిచ్చాడు. దీంతో అతడు ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీలోనే కొనసాగుతాడన్న విషయం అధికారికంగా రూఢీ అయింది. 2025 సీజన్‌లో రూ. 14 కోట్లకు ఢిల్లీలో చేరిన రాహుల్, తొలి ఏడాది 539 రన్స్, 2026 సీజన్‌లో 593 రన్స్ చేసి అద్భుత ఫామ్ కనబరిచాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ వ్యవహారంలో కీలక మలుపు తిరిగింది. సరైన డీల్ కుదరకపోవడంతో హార్దిక్ మరో ఏడాది పాటు ముంబై ఇండియన్స్ జట్టులోనే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే 2027 సీజన్ కోసం జట్టు నాయకత్వంలో మార్పులు జరగనున్నాయని, కొత్త కెప్టెన్ ఎంపిక ప్రక్రియలో మాజీ సారథి రోహిత్ శర్మ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాడని తెలుస్తోంది. కెప్టెన్సీ కోల్పోయినప్పటికీ హార్దిక్ జట్టులో ఒక ఆటగాడిగా కొనసాగే అవకాశాలను ఫ్రాంచైజీ పరిశీలిస్తోంది. ఫ్రాంచైజీలు తమ కోర్ గ్రూప్‌ను పటిష్టం చేసుకునే క్రమంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. రిషభ్ పంత్ రీఎంట్రీ, రాహుల్ కొనసాగింపుతో ఢిల్లీ క్యాపిటల్స్ మరింత బలంగా మారగా, మిగిలిన జట్లు సైతం సమతుల్యత కోసం ట్రేడింగ్ మార్గాలను అన్వేషిస్తున్నాయి.



# భారత్‌ను చూసి నేర్చుకోండి



**ఆ దేశ మాజీ టెస్టు కెప్టెన్ మిస్బా ఉల్ హక్ సూచన**

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అనుసరిస్తున్న తప్పుడు విధానాలపై ఆ దేశ మాజీ టెస్టు కెప్టెన్ మిస్బా ఉల్ హక్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న జట్టు నుంచి ఏడుమంది ప్లేయర్లు, ఇద్దరు కోచ్‌లను ఆకస్మికంగా స్వదేశానికి రప్పించాలన్న బోర్డు నిర్ణయాన్ని తప్పుపట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలోనే ఆయన సెలెక్టర్ పదవికి సైతం రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సెలెక్షన్ కమిటీ సభ్యులందరికీ పీసీబీ షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై మిస్బా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితులలో కూడా హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను బాధ్యతల నుంచి తప్పించడం సరికాదని అన్నారు. ఓటమి ఎదురైన ప్రతిసారీ వ్యవస్థలో లోపాలను సరిదిద్దకుండా తాత్కాలిక మార్పులకే బోర్డు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. విదేశాల నుంచి వచ్చే కోచ్‌లకు బోర్డు అపరిమితమైన అధికారాలను ఇస్తోందని, ఒకవేళ జట్టు విఫలమైనా వారిపై ఎలాంటి బాధ్యతను మోపట్లేదని మండిపడ్డారు. అదే సమయంలో సొంత కోచ్‌లకు మాత్రం కనీస మద్దతు ఇవ్వట్లేదని, ప్రతి చిన్న దానికి వారిని బోనులో నిలబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను విదేశీ కోచ్‌ల నియామకాన్ని తప్పుబట్టట్లేదని, విదేశీ కోచ్‌ల పట్ల కొంత సాఫ్ట్ కార్నర్ ఉంటోందని వ్యాఖ్యానించారు. అదే స్థానిక కోచ్‌ల విషయానికి వస్తే ప్రతి ఒక్కరూ వారిని విమర్శించడమే పనిగా పెట్టుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా భారత క్రికెట్ బోర్డు అనుసరిస్తోన్న విధానాలను మిస్బా ఉదహరించారు. భారత జట్టు ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో కొనసాగడం వెనుక దశాబ్దాల కఠోర శ్రమ ఉందని అన్నారు. 1990ల నుంచి భారత్ తమ క్రికెట్ నిర్మాణంపై దృష్టి పెడుతూ వచ్చిందని, దాని ఫలితాల వల్లే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్లు పుట్టుకొచ్చారని గుర్తుచేశారు. పాకిస్తాన్ క్రికెట్‌లో ప్రస్తుతం యువ ఆటగాళ్లకు టెస్ట్ క్రికెట్ ఆడే అవకాశం చాలా తక్కువగా లభిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేటి తరం ఆటగాళ్లు ఎక్కువగా పరిమిత ఓవర్ల క్రికెట్‌కే ప్రాధాన్యత ఇస్తోన్నారని, దీనివల్ల టెస్ట్ ఫార్మట్ లో రాణించే నైపుణ్యాలు కొరవడుతున్నాయని విశ్లేషించారు. ఒత్తిడిని తట్టుకోలేకపోవడానికి ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడకపోవడమే కారణమని చెప్పారు. పాకిస్తాన్ క్రికెట్ పూర్వవైభవాన్ని సంతరించుకోవాలంటే పీసీబీ తన విధానాలను మార్చుకోవాల్సి ఉంటుందని మిస్బా సూచించారు. ఆకస్మిక మార్పులతో ఆటగాళ్లలో భయాందోళనలు పెరుగుతాయే ఒరిగేదేమీ ఉండదని, యువ ఆటగాళ్లకు ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడేలా ప్రోత్సహించాలని చెప్పారు.

# 27న పింక్ పవర్ రన్



**• పాల్గొననున్న 20 వేల మంది రన్నర్లు**

**హైదరాబాద్ :** ఈ నెల 27న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరుగనుందని నిర్వాహకులు ఎంఈఐఎల్ డైరెక్టర్ సుధా రెడ్డి వెల్లడించారు. ఎంఈఐఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పింక్ పవర్ రన్ మూడో ఎడిషన్‌లో సుమారు 20 వేల మంది రన్నర్లు పోటీపడతారని, రూ.75 లక్షల భారీ నగదు బహుమతి అందించనున్నారు. పింక్ పవర్ రన్‌లో తొలిసారి హాఫ్ మారథాన్ (21.097 కిమీ) నిర్వహించనున్నారు. 10కె, 5కె, 3కె ఈవెంట్లు సైతం ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో 2025 మిస్ వరల్డ్ ఒపల్ సుచతా చువాంత్, రొమ్ము క్యాన్సర్ సర్జన్ డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటితో కలిసి సుధా రెడ్డి పింక్ పవర్ రన్ జెర్సీ, మెడల్స్ ఆవిష్కరించారు.

# పట్టుబిగించిన ఈస్ట్ జోన్..

దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ పట్టుబిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో సత్తా చాటి కొండంత స్కోర్ చేసిన ఈస్ట్ జోన్.. ఆ తర్వాత బౌలింగ్‌తో సౌత్ జోన్ పని పట్టింది. దాంతో చెన్నై వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈస్ట్ జోన్ బౌలర్లు మహమ్మద్ షమీ(2/17), ముఖేష్ కుమార్(2/36) నిప్పులు చెరగడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులే చేసింది. క్రీజులో తిలక్ వర్మ(133 బంతుల్లో 5 ఫోర్లతో 56 బ్యాటింగ్), సీవీ మిలింద్(2 బ్యాటింగ్) ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో షమీ, ముఖేష్ కుమార్‌తో పాటు ఖురైషి, శిఖర్ మోహన్ తలో వికెట్ తీసారు. సౌత్ జోన్ ఇంకా 466 పరుగుల వెనుకంజలో ఉంది. ఈస్ట్ జోన్ నిర్దేశించిన 708 పరుగుల భారీ స్కోర్‌ను అధిగమించేందుకు మూడో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు.



బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై సౌత్ జోన్ బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. ఓపెనర్ రికీ భుయ్(1) ఆరంభంలోనే వెనుదిరగ్గా.. నారయణ్ జగదీషన్, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడారు. హాఫ్ సెంచరీ దిశగా సాగిన నారయణ్ జగదీషన్(32)ను శిఖర్ మోహన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మరోవైపు షేక్ రషీద్‌తో కలిసి పడిక్కల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో సౌత్ జోన్ 115/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే షేక్ రషీద్(27)ను మహమ్మద్ షమీ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. సెంచరీ దిశగా సాగిన పడిక్కల్‌ను ముఖేష్ కుమార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 3 పరుగుల వ్యవధిలోనే సౌత్ జోన్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో తిలక్ వర్మ, రవిచంద్రన్ స్మరణ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని షమీ విడదీసాడు. రవిచంద్రన్(23) కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. అనంతరం శ్రేయస్ గోపాల్ క్రీజులోకి రాగా.. తిలక్ వర్మ ఆచితూచి ఆడటంతో సౌత్ జోన్ 176/5 టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో సమయోచితంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో తిలక్ వర్మ 123 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆచితూచి ఆడిన శ్రేయస్ గోపాల్‌ను ఖురైషి ఔట్ చేసి ఆరో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. చామ మిలింద్‌తో కలిసి తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేశాడు. అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మరో వికెట్ పోకుండా మూడో రోజు ఆటను ముగించాడు.




# చిరు కూతురు 'అమ్ములు'గా అనశ్వర..

## 'కాకా' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'కాకా' నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో చిరంజీవి కూతురిగా నటిస్తున్న మలయాళ నటి అనశ్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'అమ్ములు' పాత్రను పరిచయం చేస్తూ ఈ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.విడుదలైన పోస్టర్‌లో అనశ్వర రాజన్ మెడికల్ కాలేజీ విద్యార్థినిగా అమాయకమైన లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ఆమె నవ్వుతూ కనిపిస్తుండగా, వెనుక రక్షణ కవచంలా మెగాస్టార్ చిరంజీవి నీడ కనిపిస్తోంది. ఈ పోస్టర్ కూతురి జీవితంలో తండ్రి ప్రాముఖ్యతను, వారి మధ్య ఉండే బలమైన అనుబంధాన్ని తెలియజేసేలా ఉంది. సినిమాలో ఆమె పాత్ర కథాగమనంలో చాలా కీలకమని చిత్ర యూనిట్ పేర్కొంది.తన సహజ నటనతో మలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అనశ్వర రాజన్, 'ఛాంపియన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇప్పుడు ఏకంగా మెగాస్టార్ సినిమాలో అత్యంత ముఖ్యమైన పాత్రను దక్కించుకోవడం ఆమె కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుంది.

బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ వేగంగా జరుగుతోంది. తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో పాటు మాస్ యాక్షన్ అంశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు

# చరిత్రలో తొలిసారి..

## ఢిల్లీ దాటుతున్న జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుక




జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం విషయంలో దశాబ్దాలుగా పాటిస్తున్న సంప్రదాయానికి ఈ ఏడాది తెరపడనుంది. చరిత్రలో తొలిసారిగా ఈ ప్రతిష్ఠాత్మక వేడుకను దేశ రాజధాని ఢిల్లీ నుంచి తరలిస్తున్నారు. 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాన్ని గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉన్న ప్రదేశం ఇదే కావడం గమనార్హం.

ఈ నెలలో గుజరాత్ పర్యటనకు వెళ్లనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అక్కడే అవార్డులను ప్రదానం చేస్తారని తెలుస్తోంది. పర్యటనలో భాగంగా ఆమె ఏక్తా నగర్‌కు వెళ్లి విజేతలకు పురస్కారాలు అందజేయనున్నట్టు సమాచారం. సాధారణంగా ఏటా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. అయితే, ఈసారి అందుకు భిన్నంగా వేదికను మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది.

2024 సంవత్సరానికి గాను 72వ జాతీయ చలనచిత్ర అవార్డులను జులై నెలలో ఢిల్లీలో ప్రకటించారు. 'ఆర్టికల్ 370' ఉత్తమ చిత్రంగా నిలవగా, యామీ గౌతమ్ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. మలయాళ అగ్రనటుడు మమ్ముట్టి, బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ ఉత్తమ నటుడి అవార్డును పంచుకున్నారు. కాగా, 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ – ఏక్తా కా ప్రతీక్' అనే చిత్రానికి గాను దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ నాన్-ఫీచర్ విభాగంలో ఉత్తమ దర్శకత్వ పురస్కారం అందుకోవడం విశేషం.



# చీరకట్టులో ఆకట్టుకుంటున్న ఆషికా రంగనాథ్..

కన్నడ నటిగా పాపులారిటీ అందుకున్న ఆషికా రంగనాథ్ తొలిసారి కళ్యాణ్ రామ్ కథానాయకుడిగా వచ్చిన అమీగోస్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. సినిమా డిజాస్టర్ గా నిలిచినా అందరి దృష్టి అమ్మడి పైనే. తన నటనతో, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. మళ్లీ 2026లో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది . ఈ సినిమా కూడా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర అనే సినిమా చేస్తోంది. కానీ ఈ సినిమా విడుదలకు నోచుకోలేదు. దీంతో రూట్ మార్చిన ఈమె.. తమిళంలో తాజాగా నటిస్తున్న చిత్రం సర్దార్ 2 . సెప్టెంబర్ 10వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో అటు ప్రమోషనల్ కార్యక్రమాలతో పాటు ఇటు సోషల్ మీడియా వేదికగా సందడి చేస్తూ అలరిస్తోంది. ఈ మేరకు తాజాగా చీరకట్టులో ఆడియన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఆషికా రంగనాథ్. బ్లాక్ అండ్ వైట్ జీబ్రా కలర్స్ తో డిజైన్ చేసిన జార్జెట్ చీర కట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్లో పోల్కా డాటెడ్ తో డిజైన్ చేసిన డీప్ రౌండ్ నెక్ కలిగిన బ్లౌజ్ ధరించి తన అందాలను ఫుల్ ఫిల్ చేసుకుందిహైదరాబాదులో సెప్టెంబర్ 7న జరిగిన సర్దార్- 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఇలా ముస్తాబయింది ఈ ముద్దుగుమ్మ. చీర కట్టులో నడుము అందాలతో చక్కగా ప్రేక్షకులను మైమరిపింప చేసిన ఆషికా రంగనాథ్ ఈ ఫోటోలకు క్యాప్షన్ గా సినిమాటిక్ గా ఉందా? హైదరాబాదులో సర్దార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఈ లుక్ అంటూ షేర్ చేసిన క్యాప్షన్ ఆకట్టుకుంటుంది. మొత్తానికి అయితే ఆషికా రంగనాథ్ షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇకపోతే ప్రీ రిలీజ్ ఈవెంట్లో తన అంద చందాలతో ఆషికా ఆకట్టుకున్న విషయం తెలిసిందే

పిఎస్ మిత్రాన్ దర్శకత్వంలో గతంలో వచ్చిన సర్దార్ మూవీకి సీక్వెల్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తమిళ్ భాష స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రాబోతున్న ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్, ఐవి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై నిర్మించారు. ఇందులో కార్తీ సరసన రజీషా విజయన్ తన మునుపటి పాత్రనే తిరిగి పోషిస్తుండగా.. మాళవిక మోహనన్.. ఆషికా రంగనాథ్ ఈ చిత్రంలో అదనంగా చేరారు.. ఈ చిత్రానికి సిఎస్ సంగీతాన్ని అందిస్తుండగా .. జార్జ్ సి విలియమ్స్ సినిమాటోగ్రఫీ అందించారు. విజయ్ వెళకుట్టి ఎడిటింగ్ నిర్వహించారు. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 10న రాబోతున్న ఈ సర్దార్ 2.. సర్దార్ కు మించి సక్సెస్ అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# 75 ఏళ్ల వయసులోనూ ఫిట్‌నెస్ ఐకాన్..

## మమ్ముట్టి యంగ్ లుక్



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి సెప్టెంబర్ 7న 75వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ వయసులోనూ ఆయన ఫిట్‌నెస్, యంగ్ లుక్ చూసి సినీ పరిశ్రమ, అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. కండరాల బలం, శారీరక చురుకుదనం సహజంగా తగ్గే వయసులో కూడా ఆయన ఎంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటం వెనుక ఒక క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఉంది. పరిమితంగా ఆహారం తీసుకోవడం, క్రమం తప్పని వ్యాయామం, సరైన నిద్ర వంటి అలవాట్లే ఆయన ఫిట్‌నెస్ రహస్యాలుగా తెలుస్తోంది.

**సూర్యకు స్ఫూర్తినిచ్చిన మమ్ముట్టి**

తమిళ స్టార్ హీరో సూర్య సైతం మమ్ముట్టి ఆహారపు అలవాట్ల నుంచి స్ఫూర్తి పొందినట్లు గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. "ఇష్టమైనది ఏదైనా తినొచ్చు, కానీ ఇష్టమొచ్చినంత తినకూడదు, కడుపు సగం నిండే వరకే తినాలి" అని మమ్ముట్టి తనకు సలహా ఇచ్చినట్లు సూర్య గుర్తుచేసుకున్నారు. పూర్తిగా మానేయడం కంటే, పరిమితంగా తినడమే మమ్ముట్టి డైట్‌లో కీలక సూత్రం.

**డైట్ ప్లాన్ ఎలా ఉంటుంది?**

కొన్ని నివేదికల ప్రకారం, మమ్ముట్టి నూనెలో వేయించిన పదార్థాలకు, చక్కెర, కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారానికి దూరంగా ఉంటారు. పండ్లు, కూరగాయలు, గుడ్లు, చేపలు, నట్స్ వంటి పోషకాహారానికి ప్రాధాన్యత ఇస్తారు. ఉదయం అల్పాహారంలో ఓట్స్ జావ, గుడ్డులోని తెల్లసొన, బొప్పాయి, నానబెట్టిన బాదం వంటివి తీసుకుంటారు. మధ్యాహ్నం అన్నానికి బదులుగా ఓట్స్ పుట్టుతో పాటు తక్కువ మసాలాతో వండిన చేపల కూర తింటారు. రాత్రిపూట గోధుమ లేదా ఓట్స్ దోశలతో చికెన్ లేదా చేపల కూర తీసుకుని, తేలికపాటి ఆహారంతో సరిపెడతారు. ఆయన వ్యక్తిగత చెఫ్ చెప్పిన ప్రకారం, వేయించిన చేపల కంటే చేపల పులుసునే ఆయన ఇష్టపడతారు.

**వ్యాయామం, నిద్రకు అధిక ప్రాధాన్యం**

ఆహార నియమాలతో పాటు, మమ్ముట్టి రోజూ జిమ్‌లో వర్కౌట్లు చేస్తారు. వయసు పెరిగేకొద్దీ కండరాల బలం తగ్గకుండా ఉండేందుకు స్ట్రెంత్ ట్రైనింగ్, కార్డియో వ్యాయామాలు చేస్తుంటారు. ఫిట్‌నెస్ విషయంలో వ్యాయామం ఎంత ముఖ్యమో, శరీరానికి సరైన విశ్రాంతి కూడా అంతే అవసరమని ఆయన నమ్ముతారు. అందుకే, షూటింగ్ షెడ్యూల్స్ ఎంత బిజీగా ఉన్నా, సరైన సమయానికి నిద్రపోవడానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు.

మమ్ముట్టి 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త చిత్రం 'మేళా' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఒకవైపు నటుడిగా రాణిస్తూనే, మరోవైపు ఆరోగ్యకరమైన జీవనశైలితో ఆయన ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# పిఠాపురంలో అలా మొదలైంది..

## మళ్లీ ఫ్యామిలీ కథతో మహేష్ చంద్ర






ప్రేయసి రావే సినిమాతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న మహేష్ చంద్ర ఇప్పుడు మరో ఫ్యామిలీ కథతో వస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన పిఠాపురంలో అలా మొదలైంది సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుంది. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తోంది. టైటిల్ నుంచే కథకు పిఠాపురం నేపథ్యం ఉందని అర్థమవుతోంది. ప్రేమ, కుటుంబం, సరదా సన్నివేశాలతో పాటు తండ్రి, కూతురు మధ్య అనుబంధం ఈ కథలో ముఖ్యంగా ఉండబోతోంది. 00:05 / 02:25 రాజేంద్ర ప్రసాద్ ఇందులో కీలక పాత్రలో నటించారు. పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మతో పాటు సన్నీ అఖిల్, విరాట్, జూనియర్ పవన్ కల్యాణ్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. ఒక కుటుంబంలో మనకు రోజూ ఎదురయ్యే మనుషులు, పరిస్థితులకు దగ్గరగా పాత్రలను రాసినట్టు దర్శకుడు చెబుతున్నారు. ఇప్పటి యువతకు చెప్పాల్సిన ఒక విషయాన్ని కూడా కథలో భాగంగా తీసుకున్నారట. మహేష్ చంద్ర పేరు చెప్పగానే చాలామందికి ప్రేయసి రావే గుర్తుకొస్తుంది. ప్రేమకథతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ తో వచ్చిన ఆ సినిమా అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు కూడా ఆయన పూర్తిగా కుటుంబ కథనే ఎంచుకున్నారు. కాకపోతే ఈసారి తండ్రి, కూతురు బంధాన్ని కథలో హైలెట్ చేశారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌లో కూడా ఇంట్లో జరిగే సరదా గొడవలు, పెళ్లి చుట్టూ వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com